

ప్రయత్నం చేసి ఓడిపో కానీ.. ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు

- రవీంద్ర నాథ్ ఠాగూర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 93 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (08-05-2022) | పేజీలు : 13

# రోజుకో అత్యాచారం.. కౌలు రైతుల ఆత్మహత్యలు

- జగన్ పాలనలో రాష్ట్ర దుస్థితికి అద్దం పడుతున్నాయి
- రాజకీయ లబ్ధే లక్ష్యంగా యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారు
- వైసీపీ మనుగడ కోసం నిత్యం ప్రజల దృష్టిని మళ్లించి మభ్యపెడుతున్నారు
- ప్రతి సమస్యని రాజకీయ కోణంలో చూస్తున్నారు
- ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే కౌలు రైతుల ఆత్మహత్యలు
- వైసీపీ అధికారంలోకి వచ్చాక 3 వేల మంది కౌలు రైతులు బలవన్మరణం
- ఆ కుటుంబాలలో భరోసా నింపేందుకే పవన్ కళ్యాణ్ పర్యటన
- 8న కర్నూలు జిల్లాలో 130 మంది రైతులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం
- రూ. లక్ష సాయం చేసి సభకు వెళ్లొద్దని చెబుతోంది
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రూ. 7 లక్షలు ఇవ్వాలి
- వైసీపీ వాళ్ళు గడపగడపకు వెళ్ళే పరిస్థితి లేదు
- జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**కర్నూలు, (జనస్వరం) :** రోజుకో అత్యాచారం.. ఇద్దరు కౌలు రైతుల ఆత్మహత్యలు.. ఇవీ జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర దుస్థితి అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. ముఖ్యమంత్రికి పరిపాలనా దక్షతతో పాటు పాలన మీద ఆసక్తి, చొరవ కూడా కరవయ్యాయన్నారు. అందువల్లే రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3 వేల మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే వారిని ఆదుకోవాల్సిందిపోయి వారికి భరోసా ఇచ్చేందుకు ముందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగత విమర్శలకు పరిమితం అవుతుండడం దారుణమన్నారు. ఈ నెల 8వ తేదీ ఆత్మహత్యలకు పాల్పడిన 130 మంది కౌలు రైతుల కుటుంబాలకు భరోసా నింపేందుకు పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్నట్టు తెలిపారు. రెండున్నరేళ్ల నుంచి ఆ కుటుంబాలను పట్టించుకోని ప్రభుత్వం పవన్ కళ్యాణ్ పర్యటన అనగానే ఇప్పుడు తూతూ మంత్రంగా 300 మందికి రూ.లక్ష చొప్పున ఖాతాల్లో జమచేసి మభ్యపెట్టే ప్రయత్నాలు మొదలు పెట్టారన్నారు. శుక్రవారం కర్నూలులో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "జగన్ రెడ్డి ప్రభుత్వం పరిపాలనలో పూర్తి స్థాయిలో విఫలమైంది. ఈ ముఖ్యమంత్రి ఏ మాత్రం పరిపాలనా దక్షత లేని వ్యక్తి. రాజకీయ లబ్ధి లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని కేవలం అతని కుటుంబం కోసం, ఆస్తులు కాపాడుకోవడం కోసం, వైసీపీ మనుగడ కోసం దృష్టి మళ్లించి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన ఘనత జగన్ రెడ్డికి దక్కుతుంది. పవన్ కళ్యాణ్ మూడేళ్లుగా ప్రభుత్వంపై ఎలాంటి వ్యక్తిగత విమర్శలకు దిగింది లేదు. రాష్ట్ర ప్రజానీకానికి మన వంతు చేయగలిగిన సహాయం చేద్దామన్న ఉద్దేశ్యంతో ఏ సమస్యపైనైనా క్షేత్ర స్థాయిలో వాస్తవాలు తెలుసుకుని, వివరాలు సేకరించిన

వివరాలు 2 లో ...

## నేడు కర్నూలు జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటన

**కర్నూలు, (జనస్వరం) :** జిల్లాలో ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి, వారికి భరోసా ఇచ్చేందుకు ఆదివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తారు. కౌలు రైతు భరోసా యాత్ర కోసం ఆదివారం ఉదయం 9 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రమానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఆళ్లగడ్డ నియోజకవర్గం, శిరివెళ్ళ గ్రామంలో జరగనున్న రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరి వెళ్తారు. మార్గం మధ్యలో ఆత్మహత్యకు పాల్పడిన నాలుగు కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి చెక్కులు అందచేస్తారు. మధ్యాహ్నం 2గం.30 నిమిషాలకు శిరివెళ్ళ చేరుకుని రచ్చబండ కార్యక్రమంలో కౌలు రైతుల కుటుంబాలకు చెక్కులు అందచేసి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.



రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న విజయవాడ నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్

12లో

## తేజస్విని కుటుంబానికి న్యాయం చేసే వరకూ పోరాడుతాం

### జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి



**గోరంట్ల, (జనస్వరం) :** శ్రీ సత్యసాయి జిల్లా గొరంట్ల మండలంలో బీ ఫార్మసి విద్యార్థి వాల్మీకి బిడ్డ తేజస్విని అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన దారుణ ఘటన చోటుచేసుకోవడంతో ఈ ఘటనపై పాల్పడిన దుండగులను పట్టుకొని తీవ్రంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తీవ్ర ఆందోళనకు దిగిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్, గొట్లూరు జీవి, కోటికి రామంజి, పేరూరు శ్రీనివాసులు, పెనుకొండ నాయకులు వెంకటేష్, సురేష్, హిందూపురం నాయకులు భాస్కర్, నిమ్మకాయల రాము, చక్రీ తదితరుల పాల్గొన్నారు.

## అఘాయిత్యాలకు - అత్యాచారాలకు కారణం ఈ ప్రభుత్వమే




### జనసేన వీరమహిళా విభాగం

**తిరుపతి, (జనస్వరం) :** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై జనసేన వీరమహిళా విభాగం తరుపున సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆగ్రహ ఆవేదనలను వ్యక్తపరిచారు. మహిళలపై వరుసగా జరుగుతున్న అత్యాచారాలకు పూర్తి బాధ్యత ఈ ప్రభుత్వానిదే నిజంగా చిత్తశుద్ధి ఉన్నట్లయితే హెూంమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ నాయకులు ఆకేపాటి సుభాషిని, ఆకుల వనజ, జిల్లా సంయుక్త కార్యదర్శి కీర్తన, కోకిల, లతా, మధులత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణ - వైసీపీ అసమర్థ పాలన

## ఎడిటోరియల్




"ఆంధ్ర రాష్ట్రంలో ఆడపిల్లలపై వరుస అత్యాచారాలకు కారణాలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు" మన ఆంధ్రప్రదేశ్ లో వరుస అత్యాచారాలకు కారణాలేంటి? అన్నెం పున్నెం ఎరుగని పసిపిల్లల నుండి మహిళల దాకా, మృగాళ్ల బారిన పడడానికి కారణాలేంటీ? ఈ అత్యాచార ఘటనలను అరికట్టలేమా? ఈ ఆకృత్యాలను అరికట్టడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, ప్రభుత్వ చిత్తశుద్ధి ఎంత ఉందో మనం ఒకసారి పున:పరిశీలన చేద్దాం.

చంద్రబాబు గారి పాలనలో జరిగిన "కాల్ మనీ, సెక్స్ రాకెట్" అఘాయిత్యాలతో విసిగి వేసారి ఉన్న ప్రజలు, మహిళలపై జరిగిన దాడులను sugali preethi case అరికట్టడంలో చంద్రబాబు ప్రభుత్వ వైఖరి కూడా సరిగ్గా లేదనీ, వారికున్న బలమైన మీడియా వల్ల, ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలు బయట ప్రపంచానికి తెలియకుండా మ్యానేజ్ చేస్తారని, సుగాలి ప్రీతి అనే చిన్న పిల్లపై జరిగిన క్రూరమైన ఉదంతంతో ఆంధ్రా ప్రజలకు తెలిసి వచ్చింది. అందుకే సమర్థుడు అనుకొన్న అసమర్థ చంద్రబాబు గారికి బై బై చెప్పి, పవన్ గారి ఉన్నత ఆశయాన్ని అర్థం చేసుకోలేక, తమ బతుకులు బుగ్గి చేసే మద్యాన్ని ఆంధ్రాలో నిషేదిస్తామని చెప్పిన జగన్ గారికి ఊరు వాడలో, పల్లె పల్లెల్లో ఉన్న ప్రజలు, ముఖ్యంగా మహిళలు అఖండ విజయం అందించారు. హెూమ్ మంత్రిగా శ్రీమతి సుచరిత గారు రావడంతో, మహిళలపై అఘాయిత్యాలు తగ్గుతాయని అనుకొన్న ప్రజలకు అది కేవలం భ్రమేనని తొందర్లోనే తెలిసి వచ్చింది. సుగాలి ప్రీతి తల్లికి ఇచ్చిన మాటను కూడా జగన్ ప్రభుత్వం నిలబెట్టుకోలేక పోయింది. తాను చంద్రబాబు లాగానే, మహిళలపై జరిగిన, జరిగే అఘాయిత్యాలను చూసి చూడనట్లు ఊరుకుంటానని సుగాలి ప్రీతి కేసు మూడేళ్లుగా నాన్చుతున్న జగన్ గారి అసమర్థ ప్రభుత్వాన్ని చూస్తే చెప్పొచ్చు.

నిజం చెప్పాలంటే ఆడపిల్లలపై జరిగే అఘాయిత్యాలు, 2018తో పోల్చితే, 2019లో మన రాష్ట్రంలో, మహిళలపై అకృత్యాలు 7% పైగా పెరిగాయని, National Crimes Records Bueuro చెబుతోంది. అంటే జగన్ గారి ప్రభుత్వం మహిళల రక్షణ గురించి ఎలాంటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోలేదని తేల్చి చెబుతోంది. sugali preethi case "నేనున్నా నేను విన్నా" అంటూ పెయిడ్ కార్యకర్తలతో ఒక ఊత పదం జనాల్లోకి వదిలి, "సంపూర్ణ మద్యపాన నిషేధం" చేస్తానని, తద్వారా అక్క చెళ్ళమ్మల ఇంట్లో ఆనందం చూపిస్తానని అన్నారు. అధికారంలోకి రాగానే, బెల్టు షాపులు మాత్రమే మూయించి, మద్యం అమ్మకాలు తమ చేతుల్లోకి తీసుకుని, పిచ్చి పిచ్చి బ్రాండ్లను ఆంధ్రా యావత్తూ అమల్లోకి తెచ్చి, తాను చెప్పేది వేరే, చేసేది వేరే అంటూ ఫక్తు రాజకీయ నాయకుడి అవలక్షణాన్ని రాష్ట్ర ప్రజలకు సిగ్గులేకుండా చూపించారు. రాష్ట్రంలో, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు గల ముఖ్య కారణం జగన్ ప్రభుత్వం. తన బినామీల ద్వారా అమ్ముతున్న బూమ్ బూమ్ లాంటి పిచ్చి బ్రాండ్ల వల్లనే అని భోగట్టా! ఇలాంటి బ్రాండ్లు తాగి, ఆ మత్తులో కన్నూ మిన్నూ కానకుండా ఆడపిల్లలపై మందు రాయుళ్లు చేసే అత్యాచారాలకు జగన్ గారి ప్రభుత్వానిదే పూర్తి భాధ్యత అని నిర్ద్వంద్వంగా చెప్పొచ్చు. దీనికి ఉదాహరణగా కృష్ణా నది ఒడ్డున ఒక జంట మీద జరిగిన దాడి. ఆ దంపతులలో కాబోయే భర్తను దారుణంగా కొట్టి, మహిళపై మద్యం మత్తులో ఇద్దరు దుండగులు చేసిన అత్యాచార ఘటన. ఆ ఇద్దరిలో ఒక నిందితుడ్ని ఇప్పటి దాకా పట్టుకోలేక పోవడం జగన్ ప్రభుత్వ అసమర్థతకు



కాబోయే భర్తను కట్టేసి యువతిపై అత్యాచారం

బాధితురాలి ముఖాన్ని ఇసుకలో కుక్కేసి అకృత్యం

సీఎం నివాసానికి కిలోమీటరున్నర దూరంలో ఘోరం

కృష్ణా నది మీదుగా నాటుపడవలో పారిపోయిన దుండగులు

అత్యాచారం జరిగిన ప్రాంతం

మచ్చుతునక.

రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, యావత్ భారత దేశాన్ని నిర్భయ ఘటన మాదిరిగానే జరిగిన "దిశ" ఘటన విస్మయ పరచింది. ఎన్కౌంటర్ ద్వారా తాత్కాలిక పరిష్కారం మాత్రమే చూపించింది. తెలంగాణా రాష్ట్రంలో జరిగిన ఈ దారుణ ఘటన, తన సొంత సోదరికి జరిగినట్టుగా బిల్డప్ ఇచ్చి, చలించిపోయిన(ట్టు) సీయం జగన్ గారు, ఆవేశంతో, ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) చట్టం–2019ః 'ఏపీ 'దిశ' యాక్ట్ పేరుతో అసెంబ్లీలో "దిశ" చట్టాన్ని తెచ్చారు. ఇది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆమోదం పొంది రెండేళ్లు కావస్తోంది. మరి ఎంతమందికి న్యాయం జరిగింది? దిశా చట్టంలో ఏం చెప్పారు?

"దిశా చట్టం" ఈ చట్టంలో అతి ముఖ్యమైన విషయం, "మహిళలపై లేదా ఆడపిల్లలపై అత్యాచార కేసుల్లో, నేరం జరిగినట్లు నిర్ధారించే ఖచ్చితమైన ఆధారాలు గనుక ఉంటే, రేపిస్టులకు 21 రోజుల్లోపే కోర్టులు మరణశిక్ష విధిస్తాయి" దిశ చట్టం అమలు కోసం రాష్ట్ర స్థాయిలో ఇద్దరు మహిళా అధికారులను నియమించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా దిశ పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేశారు. అప్పటికే ఉన్న మహిళా పోలీస్ స్టేషన్లను దిశ స్టేషన్లుగా తీర్చిదిద్దారు. ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేస్తామని ఈ చట్టంలో ప్రతిపాదించారు. మహిళలకు సంబంధించిన దాడులు, వేధింపుల కేసుల్లో వారం రోజుల్లో పోలీసుల దర్యాప్తు, ఆ తర్వాతి 14 రోజుల్లో ప్రత్యేక కోర్టు విచారణ ముగించేయాలని ఈ చట్టంలో పేర్కొన్నారు. అంటే, ఈ చట్టం ప్రకారం, అత్యాచార ఘటన జరిగిన 21 రోజుల్లో తీర్పు ఇవ్వాలి. ఈ చట్టంలో లోపాలు ఉన్నాయని, తాము చేసే సూచనలు తప్పకుండా పాటించాలని కేంద్రం ఈ చట్టాన్ని తిరిగి రాష్ట్రానికే వెనక్కు పంపితే, జగన్ గారి ప్రభుత్వం ఇప్పటిదాకా పట్టించుకోలేదు.

"దిశా చట్టం" చేశారు, ఆర్భాటంగా ప్రత్యేక పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేశారు గానీ, పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా ఎంతమంది పోలీసులు ఉండాలి, మహిళలపై జరిగే దాడులను అరికట్టేందుకు ఎలాంటి సదుపాయాలు ఉండాలి, ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు ఎన్ని నిధులు అందజేయాలి, పోలీస్ వ్యవస్థను ఎలా ఆధునీకరణ చెయ్యాలి అన్న మాటలే మరిచిపోయారు. మన రాష్ట్రవ్యాప్తంగా దిశ చట్టం ఆమోదించిన తర్వాత, డిసెంబర్ 12, 2019 నుండి ఇప్పటి వరకూ వెయ్యికి పైగా లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. కానీ ఈ కేసుల్లో నిందితులకు గత చట్టాల ప్రకారమే శిక్షలు పడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం మాత్రమే ఒక వ్యక్తికి ఉరిశిక్ష విధించారు. ఈ ఘటనలో వీడియో సాక్ష్యాలతో సహా అన్ని ఆధారాలు ఉన్నా కూడా, ఆ వ్యక్తిపై కేసులో తీర్పు ఇవ్వడానికి పట్టిన కాలం ఒక సంవత్సరం. మహిళలపై జరిగే నేరాల్లో, ఆధారాలు ఉన్నా చట్టాల అమల్లో వైసీపీ ప్రభుత్వం ఎంత దారుణంగా వెనుకబడి ఉన్నదో చెప్పడానికి ఇదే అతి పెద్ద ఉదాహరణ. చట్టాలు పక్కాగా అమలు చెయ్యాలి అంటే అందుకు తగ్గ పోలీసుల సంఖ్య కూడా ఉండాలనేది జగన్ గారికి తెలియని విషయమేమీ కాదు.

2020 అక్టోబర్ 21 న, పోలీస్ సంస్మరణ సభలో ప్రతీ ఏడాది ఆరువేల మంది పోలీసులను రిక్రూట్మెంట్ చేసి, పోలీసులపై పనిభారం తగ్గిస్తామని చెప్పిన సీయం జగన్, మూడేళ్లలో ఒక్క పోలీస్ రిక్రూట్మెంట్ కూడా ప్రకటించకుండా అటు నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి రగిలించి, ఇటు శాంతి భద్రతలను పాటించే పోలీసులపై తీవ్ర పెనుభారం మోపారు. sugaali preethi case రోజుకొక ఘటన నుండి పూటకో అత్యాచార ఘటన వినాల్సిన దౌర్భాగ్యంలోకి ప్రజలను నెట్టేశారు. పోలీసుల వైఫల్యానికి ప్రధాన కారణం పాలకులే అనీ గట్టిగా చెప్పొచ్చు. మొన్న విజయవాడలో జరిగిన అత్యాచార ఘటన, రేపల్లె రైల్వే స్టేషన్లో జరిగిన మరో సామూహిక అత్యాచార ఘటన ఇందుకు ఉదాహరణ. మతిస్థిమితం లేని తన కూతురు కనిపించడం లేదనీ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చిన ఒక తండ్రిని ఎంత మాత్రమూ పట్టించుకోలేదు అక్కడి స్టేషన్ పోలీసులు. మానవ మృగాల కోరల్లో చిక్కిన ఆ కూతురును తండ్రే వెతికి పట్టుకొని కాపాడుకొని, మృగాడిని పోలీసులకు అప్పగించారు అంటే, ఎంత తీవ్రమైన నిర్లక్ష్యం, భాధ్యతా రాహిత్యం లోపోలీసు వ్యవస్థ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని అంతకన్నా ఎక్కువ భాధ్యతారాహిత్యంతో మన మరో మహిళా హెూమ్ మంత్రి వనిత గారు పబ్లిగ్గా శెలవియ్యడం, ఆంధ్రా ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం! అత్యాచార భాదితులకు సుమారు 120 కోట్లు పరిహారం కింద చెల్లించామని హెూమ్ మంత్రి గారు గొప్పగా చెప్పుకోవడం, మహిళా లోకానికి తీవ్ర అవమానం, దారుణాతి దారుణం! చేతగాని వైసీపీ ప్రభుత్వ పాలనలో, ఆంధ్రాలో రాష్ట్రంలో పెరుగుతున్న అత్యాచారాల కట్టడికి పోలీసు ఉన్నతాధికారులే ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గౌరవ హైకోర్టు వారు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను సుమోటోగా తీసుకోవాలనీ, జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఒక గొప్ప సూచన ఇచ్చారు. మానవతా దృకృథంతో ఈ సూచన అమలు చేస్తే, మహిళలపై జరిగే అత్యాచారాలు కొంతవరకైనా అరికట్టవచ్చు. మాజీ మంత్రి అవంతి నుండీ తాజా మంత్రి అంబటి వరకూ మహిళల పట్ల వారి నైజం సోషల్ మీడియాలో ఉన్న ప్రతీ ఒక్కరికీ తెలుసు. ఇలాటి వారికి ఉన్నత పదవులిచ్చి, వారికి పోలీసులను శాసించే స్థాయికి తెచ్చిన జగన్ గారి నాయకత్వంలో మహిళలకు రక్షణ దొరుకుతుంది అనను కోవడం మూర్ఖత్వమే అవుతుంది. అందుకే.. పాలన మారాలి. "తప్పు చేస్తే తన తలైనా తెగి పడాలి" అనే పవన్ కల్యాణ్ ధీరోదాత్త నాయకత్వం రావాలి. "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రఫలా: క్రియా:" అంటూ పద్యాల్లో మాత్రమే ఆడవారిని పూజించే రోజులు చుడాల్సి వస్తుంది. మృగాళ్ల చేతుల్లో బలైపోయిన సుగాలి ప్రీతి లాంటి ఆడపిల్లలకు న్యాయం చెయ్యాలి అంటూ దశాబ్దాల పాటు పోరాడుతూనే ఉండాల్సి వస్తుంది.

#Written By
ట్విట్టర్ ఐడి : @MaheshJSP





# రోజుకో అత్యాచారం.. కౌలు రైతుల ఆత్మహత్యలు

(మొదటిపేజీ తరువాయి)

తర్వాతే పత్రికా సమావేశాలు, బహిరంగ సభల ద్వారా పోరాటం చేస్తోంది. అలా గైనా ప్రభుత్వం నుంచి స్పందన వస్తుందన్న ఉద్దే శంతో జనసేన పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్ర మాలు చేపడుతోంది. అందులో భాగంగానే రెండు జిల్లాల్లో అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు భరోసా నింపడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వ పాలనలో ఆదరణ కరవై సంవత్సరాల తరబడి వారు పడుతున్న ఇబ్బందుల గురించి యంత్రాంగం నుంచి స్పందన రాని పరిస్థితుల్లో మానసిక క్షోభకు గురై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు ఆ కుటుంబానికి పార్టీ తరపున కొంత వరకైనా అండగా నిలబడే విధంగా జనసేన పార్టీ ఓ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్రంలో రైతులుకు జరిగిన అన్యాయాన్ని ప్రజల దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో అనంతపురం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పవన్ కళ్యాణ్ పర్యటించి కొంత మంది రైతుల ఇంటింటికీ వెళ్ళి అండగా నిలిచారు. 8వ తేదీ ఆళ్లగడ్డ నియోజకవర్గం, శిరివెళ్ల మండలంలో పర్యటించి రచ్చబండ కార్యక్రమం ద్వారా 130 మంది కౌలు రైతుల కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందచేస్తారు.

**- కర్నూలు జిల్లాలోనే 400 మంది కౌలు రైతుల ఆత్మహత్య**

ఈ ప్రభుత్వం రైతులు ఏ కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఎందుకు కౌలు రైతులను గుర్తించడం లేదన్న విషయం అర్థం కావడం లేదు. 2019 లో జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గతంలో ఉన్న కౌలుదారు చట్టాన్ని విస్మరించి కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు. భూమిపై హక్కు ఉన్న యజమాని సంతకం పెడితే మినహా వ్యవసాయ శాఖ నుంచి అందాల్సిన భరోసాగాని, రావాల్సిన వనరులుగాని సామాన్య కుటుంబాలకు చేరడం లేదు. రైతులకు కులాలు అంటగట్టి రైతు భరోసా అందిస్తోంది. ఏ కులానికి చెందిన రైతు అని తెలుసుకుని వారికి మాత్రమే సాయం అందించడం మొదలుపెట్టారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క కర్నూలు జిల్లాలోనే 400 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రేపు కార్యక్రమం చేపట్టనున్న ఒక్క ఆళ్లగడ్డ నియోజకవర్గంలోనే 50 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా రైతు స్వరాజ్యం వేదిక అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో క్షేత్ర స్థాయిలో పర్యటించి సమాచారం తెప్పించుకుంటే ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇది రైతు ప్రభుత్వం.. రైతుల కోసం వచ్చిన ప్రభుత్వం.. మా తండ్రి గారిలా నేను బ్రహ్మాండంగా పాలిస్తాను అని చెప్పి నమ్మించిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పరిపాలనలోనే 3 వేల మంది ఆత్మహత్యలకు పాల్పడడానికి మించిన దారుణం ఏముంది. అధికారం మీద పట్టులేకపోవడమే అందుకు కారణం. రాజకీయ వ్యవస్థ కోసం ప్రభుత్వాన్ని దుర్వినియోగం చేసుకోవడం వల్ల ఇటువంటి పొరపాట్లు జరుగుతున్నాయి

**- ఇన్ని రోజులూ ఆ కుటుంబాల్ని పట్టించుకున్న నాథుడు లేడు**

ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలు గత రెండున్నరేళ్లుగా తొక్కని గడప లేదు. కాగితాలు పట్టుకుని కలవని అధికారి లేడు. ఇన్ని రోజుల నుంచి ఎవరూ పట్టించుకోలేదు. పవన్ కళ్యాణ్ వస్తున్నారు అనగానే ఇప్పుడు హడావిడిగా 300 మందికి రూలక్ష ఇచ్చారు. మీలో చిత్తశుద్ధి ఉంటే 43, 102 జీవోల ప్రకారం 15 రోజుల్లోపు స్పందించి రూ.7 లక్షల పరిహారం చెల్లించండి. అధికారులను పంపి వన్ టైమ్ సెటిల్మెంట్ చేయించండి. ఇన్నాళ్లు ఆ పని ఎందుకు చేయలేదు. ఇప్పుడు తూతూ మంత్రంగా రూ.లక్ష వారి ఖాతాల్లో వేసేసి పవన్ కళ్యాణ్ మీటింగుకి వెళ్లొద్దని బెదిరిస్తున్నారు. బాధ్యతగల రాజకీయ పార్టీగా సమాజంలో చితికిపోయిన కుటుంబాలకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ఆయన సొంత డబ్బు రూ.5 కోట్లు విరాళం ఇచ్చి ఆ కుటుంబాల్లో భరోసా నింపుదామని చూస్తుంటే.. మీరు దాన్ని కేవలం రాజకీయ కోణంలో చూసి పవన్ కళ్యాణ్ వస్తున్నారు కాబట్టి హడావిడిగా రూ.లక్ష వారి ఖాతాల్లో వేయడం అన్యాయం. రూ.లక్షే ఎందుకు వేస్తున్నారు. ఇన్ని రోజుల నుంచి వివరాలు ఎందుకు కప్పిపుచ్చారు. ఇన్ని రోజుల నుంచి మీ వాలంటీర్ వ్యవస్థ, మీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఏమయ్యారు. కర్నూలు జిల్లాలోనే ఇంత మంది ఆత్మహత్య చేసుకుంటే ఎంత దయనీయ పరిస్థితి ఉందో అర్థం చేసుకోవాలి. మీలో నిజాయితీ, చిత్తశుద్ధి లేదు. ఇప్పుడు రూ.లక్ష ఇచ్చి తర్వాత రూ.7 లక్షలు ఇస్తామని వారిని మభ్యపెట్టి పవన్ కళ్యాణ్ సభకు వెళ్లొద్దని మాట్లాడుతున్నారు.

**- జగన్ రెడ్డి పాలనను పక్క రాష్ట్రాల నాయకులు విమర్శిస్తున్న దుస్థితి**

బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా ప్రతి రైతును ఆదుకోవడానికి ముందుకు వచ్చాం. ఈ కార్యక్రమం పవన్ కళ్యాణ్ మొదలు పెట్టినప్పుడు వెయ్యి మంది చనిపోయారు అనుకున్నాము. లెక్కలు చూస్తే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 1019 మంది, రెండో ఏడాది 890 మంది, ఈ ఏడాది ఆ సంఖ్య వెయ్యి ఎప్పుడో దాటేసింది. ఈ కార్యక్రమం మొదలు పెట్టిన తర్వాత కూడా ప్రభుత్వం నుంచి స్పందన లేని పరిస్థితుల్లో వారానికి ఇద్దరు ముగ్గరు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారు. వైసీపీ పాలనలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఇంకా చాలా మంది ఆత్మహత్య చేసుకున్నట్టు సమాచారం వస్తోంది. వారందరికీ భరోసా నింపేందుకే పవన్ కళ్యాణ్ వస్తున్నారు. ఎవరూ బెదిరింపులకు భయపడవద్దు. పవన్ కళ్యాణ్ మీ బిడ్డల భవిష్యత్తు కోసం నిలబడుతున్నారు. వారి కోసం జిల్లాలవారీగా ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేస్తున్నారు. బాధ్యతగల ప్రభుత్వంగా జనసేన పార్టీ మీద విమర్శలు మాని మా పార్టీ చేస్తున్న కార్యక్రమాలు చేయగలరా ఆలోచించుకోండి. ముఖ్యమంత్రి గడప గడపకు వెళ్లమన్నారు. మీకు ఆ పరిస్థితి ఉందా? మీ ఎమ్మెల్యేలు వస్తే నిలదీయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రోడ్ల దుస్థితి మీద జనసేన పార్టీ నిర్వహించిన క్యాంపెయిన్ తోనే అందరికీ రాష్ట్రంలో పరిస్థితులు తెలిశాయి. పక్క రాష్ట్రాల నాయకులు విమర్శిస్తున్నారంటే అంతకంటే దుస్థితి ఏముంది. ఈ ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాల్సింది పోయి పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగత విమర్శలకే పరిమితం అవుతున్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి వాడే భాష, మాట్లాడాల్సిన మాటలా అవి. ప్రతి పక్ష పార్టీగా బాధ్యత ఉంది కాబట్టే ప్రతి కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకునే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నాం" అన్నారు. మీడియా సమావేశంలో పార్టీ కార్యక్రమాల విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, పార్టీ నాయకులు చింతా సురేష్, రేఖా గౌడ్, హసీనా బేగం, బాలవెంకట్, వై.విశ్వనాథ్, లక్ష్మన్న, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**మంగళగిరి, (జనస్వరం) :** మంగళగిరి బాపనయ్య నగర్ 28 వార్డులో చిల్లపల్లి యూత్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం ఛైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశమని, సర్వ మతాలను గౌరవించడం జనసేన పార్టీ సిద్ధాంతం అని, ప్రస్తుత ప్రభుత్వం ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుందని, జనసేనపార్టీ అధికారంలోకి రావడంతోనే ముస్లింల సాధికారత సాధ్యపడుతుందని తెలియజేశారు. తదనంతరం రంజాన్ తోఫా ముస్లిం కుటుంబాలకు అందజేసి పవిత్ర రంజాన్ అందరికీ సంతోషాన్ని, ఆనందాన్ని నింపాలని కోరుకుంటూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరఫున ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లిం మహిళలు వారి సమస్యలను తెలియపరచగా కచ్చితంగా పెన్షన్, రేషన్ కార్డులు వచ్చేలాగా జనసేనపార్టీ మీ తరఫున ప్రభుత్వ అధికారులతో మాట్లాడుతుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన చిల్లపల్లి యూత్ సభ్యులు షేక్ వజీర్ భాష, నందం మోహన్ రావు, మేకల సాయి, మేకల చంద్ర, జొన్నాదుల పవన్ కుమార్, సభ్యులందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. తదనంతరం చిలపల్లి యూత్ టీషర్ట్ ను ఆవిష్కరించి యూత్ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, ఎంపీటీసీ కోఆర్డినేటర్ మునగపాటి వెంకటమారుతి రావు, పార్టీ ఐటీ విభాగం సభ్యులు చవ్వాకుల కోటేష్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మంగళగిరి పట్టణ అధ్యక్షుడు షేక్ కైరల్లా, మంగళగిరి మండల అధ్యక్షులు వాస శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షణ్ముఖ వ్యూహం పోస్టర్ ఆవిష్కరణ

**విజయనగరం (జనస్వరం) :** జనంలోకి జనసేన ప్రజా సమస్యలపై పోరాటం కార్యక్రమం జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గజపతినగరం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన పార్టీ అధికారంలోకి రాగానే చేసే కార్యక్రమాలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా ప్రజల్ని ఇబ్బందికి గురి చేస్తుందని, అలాగే జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ విధంగా ప్రజల్ని మేలు జరుగుతుందో వివరిస్తామన్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు ఆయన సిద్ధాంతాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్ రావు, మిడతాన రవికుమార్, పండు, శ్రీను, హరీష్, ఆదినారాయణ, రాజీవ్, డొల రాజేంద్ర, మహేష్, రవీంద్ర, నాయుడు పాల్గొన్నారు.



# నాలోస్వరం

## వైఫల్యాల బాటలో వైసీపీ ప్రభుత్వం - 2

**గతవారం ఆర్టికల్ కొనసాగింపు :**

ఇసుక పాలసీ : చంద్రబాబు ప్రభుత్వం "ఇసుక" పాలసీ తో చేసిన మాఫియా అంతా ఇంతా కాదు. చింతమనేని లాంటి మాజీ ఎమ్మెల్యేల చేతిలో ఇసుక మాఫియా నడిపించి, అడ్డుకున్న అధికారులను బెదిరించి, ఎక్కడ పడితే అక్కడ, ఇసుకను రవాణా చేసి అడ్డంగా సంపాదించారు. రాష్ట్రం మొత్తంలో పది వేల కోట్ల రూపాయలకు పైగా ఇసుక దోపిడీ జరిగిందనీ భోగట్టా. చంద్రబాబు వాటా ఎంతుందో ఆకు రౌడీ అనీ పవన్ గారు ముద్దు పేరు పెట్టిన చింతమనేని చెప్పాలి. ఈ ఇసుక అక్రమ తవ్వకాలపై, మొదటి నుండి పోరాడింది జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ మరియు ఇతర రాజధాని ప్రాంత రైతులు. వీరి పోరాటానికి స్పందించిన జాతీయ హరిత ట్రిబ్యునల్, చంద్రబాబు హయాంలో ఇసుక అక్రమంగా తవ్వేసారని, దానివల్ల నదీ పరివాహక ప్రాంతం దెబ్బ తిన్నదని వారి నేతృత్వంలో జరిగిన ఎంక్వైరీ కమిషన్ తేల్చి చెప్పింది. వందకోట్ల రూపాయలు, నష్టపరిహారం కింద చెల్లించాలని తీర్పు ఇచ్చింది.

ఇలా ఫైన్‌గా వేసిన డబ్బు, ఇసుక మాఫియా నేతల నుండి కాకుండా వైసీపీ ప్రభుత్వం, ప్రజలు కట్టిన పన్ను డబ్బుల నుండే చెల్లించడం దారుణమైన విషయం. అప్పటికి వైసీపీ ప్రభుత్వం అధికారంలో కొచ్చింది. వచ్చీ రాగానే, అప్పటి వరకూ ఉన్న ఇసుక పాలసీని పూర్తిగా రద్దు చేసి, ఎలాంటి పాలసీ ప్రకటించకుండా, ఆరు నెలలు వృధాగా కాలం వెళ్ళబుచ్చి, రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేసింది. సుమారు రెండు లక్షల మంది కుటుంబాలు ఆధారపడి ఉన్న భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టింది. ఒక పాలసీ సరిగ్గా లేకపోతే ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడతారో తెలియవచ్చి ంది. ఇది గమనించిన జనసేనాని భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా "లాంగ్ మార్చ్" నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారు. భవన నిర్మాణ కార్మికుల వెతలు, యావత్ ఆంధ్ర దేశం మొత్తం తెలిసేలా ధవళేశ్వ రం కవాతు జయప్రదంగా నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని, కవాతును జయప్రదంగా నిర్వహించారు. ఈ కవాతుతో దిగొచ్చిన ప్రభు త్వం, ఇసుక పాలసీను తీసుకు రావడానికి దోహదం చేసింది. కానీ మళ్లీ అదే తప్పుల తడకగా ఇప్పటికీ సరైన "ఇసుక పాలసీ"ను తీసుకు రావడంలో పూర్తిగా విఫలమైంది. పైగా తనకు అనుకూల సంస్థ కు ఇసుక రీచ్‌లు మొత్తం గంపగుత్తగా కట్టబెట్టేసి ఒక రకమైన దోపిడీకి తెర లేపింది. ఒకప్పుడు ఐదు వేలకు దొరికే లారీ ఇసుక, నేడు పాతిక వేలకు చేసి, దిగువ - మధ్య తరగతి ప్రజల నెత్తిన పెనుభారం మోపిన మహా పాపం, ఈ వైసీపీ ప్రభుత్వానికే చెందుతుంది.

**పోలవరం ప్రాజెక్టు :** చంద్రబాబు ప్రభుత్వం ఓటమి పాలవ్వడానికి ఇసుక మాఫియా ఒక కారణమైతే, పోలవరం అక్రమ కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టుల పేరిట, అప్పటి యంపీ రాయపాటి వాళ్ల చేతుల్లో వందల వేల కోట్ల కాంట్రాక్టులు ఉదారంగా ఇచ్చేలా చూడడం మరో కారణం. సుమారు పదహారు టన్నుల మట్టి ఒక స్కూటీ నంబర్ పైన రవాణా చేసినట్టు, దానికి బిల్లులు పెట్టీ అడ్డంగా దండుకొన్నట్టు, విచారణ చేసిన సీబీఐ అధికారులు పేర్కొన్నారు అంటే.. పోలవరం పేరిట ప్రజల జేబులకు ఎంత పెద్ద స్థాయిలో కన్నం పెట్టారో అర్థం చేసుకోవచ్చు. తెదేపా నేతలకు పోల" వరం", కనక వర్షం కురిపించింది. వైసీపీ అధికారంలోకి రాగానే పోలవరం రివర్స్ టెండర్ పేరిట కాంట్రాక్టులు నవయుగ నుండీ తన అనుకూల సంస్థ మేఘా కృష్ణా రెడ్డి పేరిట కట్టబెట్టడంతో మరొకసారి పోలవరం మళ్లీ అధికార పక్షానికి పోల"వరం" అయ్యింది. 2021 డిసెంబర్ కల్లా పోలవరం పూర్తి చేస్తానని అసెంబ్లీలో తొడకొట్టిన అప్పటి మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఇప్పుడు ఇంట్లో ఖాళీగా కూర్చొని ఈగలు కొట్టుకుంటున్నారు. పోలవరం ఎంతవరకు వచ్చిందయ్యా అని ప్రస్తుత మంత్రి అంబటి నడిగితే, స్పిల్ వే రక్షణ గోడ వరదలకు కొట్టుకు పోయిందని, దానికి రెండు వేల కోట్లకు పైగా ఖర్చవుతుందని, ఎప్పటికి పూర్తవుతుందనే విషయం తన దేవుడు జగన్ కు కూడా తెలీదని సెలవిచ్చారు. ఇంతకు ముందు మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు ఇవేవీ తెలియకుండానే, 2021 డిసెంబర్ కల్లా పోలవరం పూర్తవుతుందనీ ఎలా చెప్పారు? పోలవరం ప్రాజెక్టు తన చేతుల్లో తీసుకున్న మేఘా సంస్థ, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్ ను నిశితంగా పరిశీలించకుండా నే ఎలా బిడ్డింగ్ వేసింది? రెండు వేల కోట్ల నష్టం చేకూర్చిన పోలవరం ప్రాజెక్టు పనులకు బాధ్యులెవరు? ప్రజల సొమ్ము ఖర్చు పెట్టడంలో నేతలు ఇంత నిర్లిప్తత, ఇంత నిర్లజ్జగా ఎలా ఉండగలిగారు? పోలవరం ప్రాజెక్టు అనుకున్న సమయానికి పూర్తి చెయ్యడంలో విఫలమవ్వడానికి, పోలవరం పేరిట ప్రజల సొమ్ము దోచుకోవడానికి రెండు పార్టీల నేతలు కారణమయ్యారు. ఇది, ప్రస్తుత జగన్ ప్రభుత్వ ఉదాసీనతనో లేక కావాలని చేసిందో కాలమే తేల్చాలి. పోలవరం నిర్వాసితుల బాధలపై పవన్ గారు ప్రభుత్వానికి చేసిన సూచనలు, వారిని ఆదుకోవాలని చెప్పిన మాటలు.. గత, ప్రస్తుత ప్రభుత్వాలు పెడ చెవిన పెట్టడం బాధాకరం!

పైవన్నీ చూస్తే.. మనం ఒక మాట చెప్పొచ్చు, ఆంధ్రా ప్రజల పరిస్థితి, పెనం మీద నుండీ పొయ్యిలో పడ్డట్లుగా మారిపోయింది. చంద్రబాబు పోయి, బాబుకి అప్డేటెడ్ వెర్షన్ గా చంద్రబాబు2.0 ప్రభుత్వం వచ్చినట్లయింది. ఇద్దర్నీ సమాన దూరంలో ఉంచాల్సిన అవసరం విజ్ఞులైన ఓటర్లకు ఉంది.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



**పాలకొండ, (జనస్వరం) :** కెల్ల గ్రామం జనసైనికుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు హజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వ్యవసాయ పంటల నష్టాలతో మానసిక వేదనతో చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయలు ప్రకటించారని, ఈ విధంగా కౌలు రైతుల సుమారు 3000 కుటుంబాలకు, మొత్తం 30 కోట్లు రూపాయలు ప్రకటించి ఆ బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, స్వయంగా వాళ్లని పరామర్శించి చెక్కులు అందజేశారని గర్భాన సత్తిబాబు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇలాంటి నాయకుడిని చూడలేదని, ఇలాంటి నాయకుడిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 2024లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమన్నారు. వైసీపీ, జగన్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి వజ్రగడ రవి కుమార్, డొంక శివకుమార్, గర్భాపు నరేంద్ర, మండంగి యోగేష్, కెల్ల గ్రామ జనసైనికులు ప్రసాద్, కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట




కార్మికుల దినోత్సవం సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో జనసేన యువ నాయకులు గెడ్డం చైతన్య, ఆకాష్ లు చలివేంద్రాన్ని జనసేన పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు గెడ్డం చైతున్య, ఆకాష్, నారిపురెడ్డి పద్మా, జగ్గనదోర, రత్నాజీ, గణేష్, రాజు, సూర్య చంద్ర, నానాజీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దాపురం



బాటసారులకు దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ప్రతి ఒక్కరూ వీధివీధిన ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. ఆదివారం పెద్దాపురం జనసేన పార్టీ పట్టణ యువత ఆధ్వర్యంలో సంత మార్కెట్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని తుమ్మల రామస్వామి బాబు చేతులు మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండుటెండల్లో బాటసారులకు దాహం తీర్చేందుకు ప్రజలకు ఈ చలివేంద్రాలు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, అలాగే పెద్దాపురం నియోజకవర్గంలో పులిమేరు, సామర్లకోట పలు ప్రాంతాల్లో జనసేన పార్టీ యువత సహాయ సహకారాలతో ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ సహాయ కార్యదర్శులు చిటికెల నారాయణమూర్తి, కంచు మూర్తి రాజన్న, పిట్ట జానకి రామారావు, పెద్దాపురం 20 వార్డు కౌన్సిలర్ ఓబిలిశెట్టి వనిత, గణేష్, పెంకే వెంకట లక్ష్మి, పొలమరశెట్టి సత్తిబాబు, కటారి శ్రీను సహారా కోటి, ధర్మ, వంగలపూడి సతీష్ గున్ని, భగవాన్, బర్రె స్వామి మంచం సాయి, అత్తి




లి కృష్ణ, చిటికెల త్రివేణి, ఎస్.ఎస్ పాల్గొన్నారు.

## రాజాం

జనసేన పార్టీ రాజాం నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ముచ్చ.శ్రీనివాసరావు పిలుపు మేరకు నియోజకవర్గ నాయకులు యు.పి.రాజు ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ చలివేంద్రం బుచ్చింపేట సెంటర్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ అభ్యర్థి సామంతుల.రమేష్ రెడ్డి, బాలకృష్ణ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. బుచ్చింపేట నాయకులు నమ్మి.దుర్గారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో యు.పి.రాజు ఆధ్వర్యంలో గ్రామ కూడలి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన సంతృప్తి వ్యక్తపరుస్తూ జనసేన బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టి.రామకృష్ణ



మీసాల, లక్ష్మునాయుడు ఈశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బెళుగుప్ప

అనంతపురం జిల్లా, బెళుగుప్ప మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని బెళుగుప్ప డిప్యూటీ తహసీల్దార్ పీరా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం బెళుగుప్ప మండల అధ్యక్షులు కాసంశెట్టి సుధీర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని గుర్తుంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సేవలను ప్రజలకు అందించడమే జనసేన లక్ష్యం అని చెప్పారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ సభ్యులు అజయ్, నాని, తిప్పయ్య, ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తణుకు



దువ్వ గ్రామంలో జనసేన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తణుకు నియోజకవర్గం జనసేనపార్టీ ఇంఛార్జ్ విడివాడ రామచంద్రరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు చిక్కాల వేణు, తణుకు పట్టణం అధికార ప్రతినిధి పంతం నానాజీ, దువ్వ జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీరాముల చిన్ని, లీగల్ సెల్ సెక్రటరీ కొయ్యల విజయ్ కుమార్, దువ్వ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

---

## వీరమహిళ కిట్లంగిపద్మ పుట్టినరోజు వేడుకలు

**పాడేరు, (జనస్వరం) :** విశాఖజిల్లా పాడేరు జనసేన పార్టీ వీరమహిళ నాయకురాలు కిట్లంగిపద్మ 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే జనసేన పార్టీలో పార్టీ బలోపేతానికి ప్రజల సమస్యల మీద గళం విప్పడానికి నాకు అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలియజేసారు. పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని పార్టీ గ్రామ స్థాయి నుండి క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే 2024 లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేసే విధంగా అడుగులు వేయాలని దిశానిర్దేశం చేశారు. అలాగే జనసేన పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న జనసైనికులకి, జనసేన పార్టీ వీరమహిళలకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఎక్సిక్యూటివ్ కమిటీ మెంబెర్ కొర్ర కమల్ హాసన్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, ఆనంద్, రాజు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఆర్టీసీ, విద్యుత్ చార్జీల ధరలను తగ్గించాలి

### పామిడి జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**పామిడి, (జనస్వరం) :** అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండలం జనసేన పార్టీ అధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం పెంచిన విద్యుత్, ఆర్టీసీ చార్జీలకు వ్యతిరేకంగా పామిడి జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎం.ధనుంజయ అధ్యక్షతన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో జిల్లా నాయకులు, అభిమానులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన తమ నిరసన గళం వినిపించారు. ఈ నిరసన కార్యక్రమం పామిడి పట్టణం పంచముఖ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా, మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకీ సామాన్య పేద ప్రజలపై నడ్డివిరిచే విధంగా చార్జీల బాదుడు పెరుగుతోందని ప్రభుత్వం మాత్రం వీటిపై సమీక్షలు చేయకుండా సాయం అందిస్తున్న పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దూషణలు చేస్తూ ప్రతిపక్షాలు నోరు నొక్కాలని చూస్తున్నాయని పవన్ కళ్యాణ్ మాత్రం పార్టీలను చూడకుండా కష్టంలో ఉన్న అన్ని పార్టీల వారికి భరోసా ఇస్తున్నారు. ఉదాహరణకు మొన్న పామిడి మండలంలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని, ఆర్థిక సహాయం అందుకున్న వారిలో ఒకరు టీడీపీ సానుభూతిపరులు ఇంకొకరు వైసీపీ సానుభూతిపరులు ఉన్నరని అయినా పవన్ కళ్యాణ్ వారికున్న కష్టాన్ని చూశారు తప్ప పార్టీలను, వ్యక్తులను చూడలేదని, కష్టం వస్తే ఎవరినైనా ఆదుకోవడానికి ముందుండే వ్యక్తీ పవన్ కళ్యాణ్ అని తెలియజేశారు. అలాగే జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు




అప్పటి ప్రభుత్వం పెంచిన ధరలను వ్యతిరేకిస్తూ పాదయాత్రలో బాదుడే బాదుడు అంటూ తనకు అవకాశం ఇస్తే పెరిగిన అన్ని ఛార్జీలను పూర్తిగా తగ్గిచేస్తా నని నమ్మబలికి ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇప్పుడు ప్రజలపై బాదుడే బాదు డు కాదు వీరబాదుడు రుచి చూపిస్తున్నాడన్నారు. ఇచ్చిన మాట తప్పను అనే జగన్ మరి మాట తప్పి ప్రజలను మోసం చేశారని తెలియజేశారు. తన పాద యాత్రలో ప్రజలకు ముద్దులు పెడుతూ ఓట్లు అడిగి ఇప్పుడు అదే ప్రజలకు గుద్దులతో చార్జీల మోత మోగిస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే రానున్న రోజుల్లో మా నిరసన కార్యక్రమాలను ఇంకా తీవ్ర తరం చేస్తామని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి సామాన్య ప్రజలు పడుతున్న కష్టాలను అర్థం చేసుకొని తను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదంటే రానున్న రోజుల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని, రాష్ట్రంలో మిమ్ములను తిరగని యారని, మీ ప్రజా వ్యతిరేక నిర్ణయాల వలన ప్రజలు నష్టపోతున్న తీరును క్షేత్ర స్థాయిలో ఎండగడుతూ ప్రజలను చైతన్యపరిచి 2024లో జనసేన పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తామని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, సహాయ కార్యదర్శి జీవన్ కుమార్, జనసేన నాయకులు వేణు, రాజశేఖర్, జగదీష్, శరత్, సూర్య, ఖాజావలి, శేక్షావలి, రాము, మురళి, అబ్దుల్లా, నాగేంద్ర, సురేష్, సిద్ధ, ధనుంజయ, మాభూ, ప్రతాప్, ధన, సుకుమార్, జమీర్, అశోక్, విశ్వనాథ్, హరికృష్ణ, రాజేష్ కుమార్ జనసైనికులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి

## జనసేన నాయకులు సీ.రాజశేఖర్



**పత్తికొండ (జనస్వరం) :** పత్తికొండ నియోజకవర్గ నాయకులు సీ.రాజశేఖర్ ప్రజా పోరాట యాత్ర గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. మధపురం, కర్లకుంట, అమకతాడు, రామకృష్ణపురం, యస్ హెచ్ యర్ర గుడి, మన్యంకుంట, యర్రబాడు, భాపనదొడ్డి, మాధపురం గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఆయన మాట్లాడుతూ మాదాపురం గ్రామంల రేషన్ డెలివర్ సరిగా అం దడం లేదని, స్కూళ్లో పెచ్చులు ఉడి కింద పడిపో తున్నాయన్నారు. పిల్లల ప్రాణాలకు హానికరంగా ఉందన్నారు. కర్లకుంట జగదుర్గి వరకు రోడ్డు కావాలని గ్రామస్తులు వాపోయారు. పుట్లూరు గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ బాగాలేదని, విద్యార్థులకు బస్సు సౌకర్యం లేదని, అలానే పెద్దలు మూడు కిలోమీటర్లు వరకు కాలి నడకన నడుచుకుంటూ పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యను వెంటనే తీర్చాలని ప్రజలు కోరుతున్నారన్నారు. గోరంట్ల నుండి యస్ హెచ్ యర్రగుడికి రాక పోకలకు ఇబ్బందికరంగా ఉందని హంద్రీ బ్రిజ్ వెంటనే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నార న్నారు. మన్యంకుంట గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనే జ్ సమస్యలు అలానే వాటర్ ట్యాంక్ సమస్యలు వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణగిరి మండలం నాయకులు నాగేశ్వరరావు, కాల్వ భాస్కర్, తిరుపాల్, ఎర్రి స్వామి, వడ్డే వీరేశ్, వెంకట్రాముడు, రవి, మద్ది లేటి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబలకు అండగా ఉంటాం

## జనసేన ఉమ్మడి వరంగల్ జిల్లా జనసేన నాయకులు



**వరంగల్ (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా ఇంచార్జి ఆకుల సుమన్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా మంగపేట మండల ప్రాంతంలోని శనిగగుంట గ్రామం లో జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లులు కాలిపోయిన కుటుంబాలను పరామర్శిం చిన జనసేనపార్టీ నాయకులు. అనంతరం వారికీ నిత్యావసర సరుకులు, కూర గాయలు, బియ్యం పంపిణీ చేసారు. ఈ మేరకు గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ మాట్లాడుతూ ఇంత విషాదకరమైన ఘటన జరగడం చాలా బాధా కరమని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీరిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలి ంచి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఎక్కడైతే వారు ఇల్లులు కాలి పోయాయో అదే స్థలంలో భాదితులకు పక్కా ఇల్లులు నిర్మించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరం గల్ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు కొలిపాక ప్రశాంత్, సిద్ధం రవి, విద్యార్థి విభాగం కోర్డినేటర్స్ మాచర్ల రాజేష్, సోమిడి సురేష్, గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి జన్ను ప్రవీణ్, వరంగల్ పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ జెరిపోతుల సనత్ కుమార్, మంగపేట మండల నాయకులు అజయ్, నరేష్, కృష్ణ, శ్రీకాంత్, సాయి కిరణ్, సందీప్, సిద్ధూ, అరుణ్, సిహెచ్ శ్రీకాంత్, ఏటూరు నాగారం మండల నాయకులు పవన్ కళ్యాణ్, శివ, పవన్, నవీన్, రమేష్ భూపాలపల్లి నియోజకవర్గం నాయకులు సిద్ధం గణేష్, సురేష్, జనసైని కులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం



**చిత్తూరు (జనస్వరం) :** గంగాధర నెల్లూరు నియోజవర్గం కార్వేటినగరంలో నియోజకవర్గ ఇంఛార్జి డా.పొన్నా యుగంధర్ అధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యుల పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్ పాల్గొన్నారు. నూతనం గా ఎన్నికైన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్వేటినగరం మండలంలో ఇంటి పెద్దలను కోల్పోయిన కుటుంబాలకు అండ గా జనసేన పార్టీ తరపున నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజే శారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై ఇత ర పార్టీల నాయకులు డా.హరి ప్రసాద్ అధ్వర్యంలో జనసేన కండువా కప్పు కున్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు తమ మండలాల్లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు బత్తిన మధు బాబు, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, జిల్లా కార్యదర్శి దేవర మనోహర్, కార్వేటి నగరం మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మోర్త గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**నిడదవోలు (జనస్వరం) :** నిడదవోలు నియోజకవర్గంలోని ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ మాట్లాడుతూ ప్రతి జనసైనికుడు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని 2024లో పార్టీ అధికారం లోకి రావటానికి కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకుంటూ వెళు ్న్నామన్నారు. దానికనుగుణంగా తొలి అడుగు మోర్త గ్రామంలో పడిందని ఇక ముందు మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతం చేయడానికి ఖచ్చిత మైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా మండలం మొత్తం ఒక తాటి మీద ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ దేశంలో ఏ పార్టీ చేయని విదంగా పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తల కోసం జీవిత భీమా పాలసీ చేయించి, కార్యకర్తల క్షేమం కోసం ఆలోచించే పార్టీ అని నిరూపించుకున్నారు. ఈ రోజు రాష్ట్రం మొత్తం కౌలు రైతులకు అండగా రైతు భరోసా యత్ర చేపట్టి రైతు కన్నీ ళ్లు తుడవటానికి బయలుదేరారన్నారు. ఈ దేశంలో ప్రజల కోసం, తన జీవి తం పణంగా పెట్టి పోరాడే పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ, జిల్లా సంయుక్త కార్యదర్శి కాకర్ల నాని, గ్రామ సర్పంచ్ నార్ని రామక్రిష్ణ, ఎంపిటిసి కాకర్ల కరు ణ, చిటికిన సూరి బాబు, దొడ్డా పండు, నవీన్, దాసరి సుబ్బు, భగవాన్, ఇర్రి మోహన కృష్ణ, ఇంద్ర, దుర్గా మల్లేష్, మోర్త జనసైనికులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# జనసైనికుల రక్తదానం




**కృష్ణా (జనస్వరం) :** కైకలూరు నియోజకవర్గం కలిడిందిలో హోప్ చారిట బుల్ ట్రస్ట్ ద్వితియ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ క్యాంప్‌లో జనసైనికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జన సేన కృష్ణా జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు చెన్నంశెట్టి చక్రపాణి, నున్న సుబ్ర మణ్యం, కేసిరెడ్డి రాజేష్, ఆళ్ల శివ, ఎర్రబోలు వీరస్వామి కొంతమంది పాల్గొని రక్తదానం చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీలకి అతీతంగా చేస్తున్న ఈ రక్తదాన శిబిరం గురించి హోప్ టీంకి ధన్యవాదాలు తెలియచేసారు.

# మజ్జిగ పంపిణీ



**గుడివాడ (జనస్వరం) :** గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామ కృష్ణ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు కార్మికులు కర్షకులు పోరాటం వారి త్యాగఫలం నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేగా జరుపుకుం టున్నామన్నారు. కార్మికులకు భద్రత, కార్మిక చట్టాలు సక్రమంగా అమల య్యేలా చూడాలని కోరారు. అప్పుడే కార్మిక దినోత్సవ ఉద్దేశం నెరవేరుతుం దన్నారు. గుడివాడ పట్టణ కార్మికులు కరోనా టైంలో ఎంతో కష్టపడి ప్రాణా లకు తెగించి ఎంతో వర్క్ చేశారని కార్మిక సోదరులందరిని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు అయ్యప్ప, జగదీష్, చరణ్, పవన్, నాగ సాయి, మెకానిక్ మూర్తి, జనసైనికులు పాల్గొన్నారు.

# నిరాశ్రిత పిల్లలకి పాదరక్షలు అందించిన జనసైనికులు

**కదిరి (జనస్వరం) :** పట్టణంలోని మాధవ గురుకులంలో ఉన్న నిరాశ్రిత పిల్లలకి పాదరక్షలు లేవని మాధవ గురుకులం నిర్వాహకులు కదిరి జనసేన పార్టీ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు పూల రాజేంద్ర ప్రసాద్, లక్ష్మణ కుటాల ఆ పిల్లలకు పాదరక్షలను జనసైనికుల సహకారంతో అందించారు. వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రజాసేవ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంత లో ఇతరులకు సహాయపడాలని కోరారు.



# వయో వృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి




**బాపట్ల (జనస్వరం) :** జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆది శేషు మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో జె.సిని కలిసి దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని బాపట్ల జిల్లాలో ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించి ఆ కార్యాలయం వచ్చేలా చేస్తానన్నారు. అలాగే చదువుకున్న దివ్యాంగులకు ఉద్యోగాలు కల్పించమని అడగగా అన్ని శాఖలలో బాక్ లాగ్ పోస్టులు విడుదల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోగన ఆదిశేషు, కోకి రాజశేఖర్, కంది వెంకటరెడ్డి, షేక్ సుభాని, దేవిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం మహిళ గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం



**చంద్రగిరి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చంద్రగిరి నియోజవర్గం దామలచెరువు పంచాయతీలో జిల్లా కార్యదర్శి నాజీర్ భాష, పాకాల మండలం అధ్యక్షులు తలారి గురునాథ్, వారి మిత్ర బృందం అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉండి పదవులు అధికారం అనుభవిస్తున్న వైసీపీ నాయకులు సామాన్య ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదు. జనసేనపార్టీ అధికారంలో లేకపోయినా జనసేన పార్టీ నాయకులు సుమారు రూ.90,000లు దామలచెరువు పంచాయతీలో గల మౌలాలి పేట వీధిలో నివసిస్తున్న ముస్లిం యువతి దిల్షాద్ తల్లి, తండ్రినీ కోల్పోయి గతంలో కురిసిన భారీ వర్షాలకు తనకు ఉన్న పూరి గుడిసె పూర్తిగా పడిపోవడం వల్ల ఒంటరిగా జీవనం సాగిస్తున్న మహిళలకు జనసేన పార్టీ సుమారు లక్ష పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. జనసేనపార్టీ పీఏసీ సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరి ప్రసాద్ రూ.20,000లు ఆర్థిక సాయం చేశారు. తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు రాయల్ వెంకట్ నిర్మించబోయే ఇంటికి రంగులు ఇస్తానన్నారు. చంద్రగిరి మండల అధ్యక్షులు కిషోర్ రాయల్ కరెంటు వస్తువులు ఇచ్చారు. ఆర్థిక సహాయంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక, సిమెంట్, ఇనుము వంటివి ఇంకా కావాలంటే సహాయం చేస్తామని తెలిపారు. జనసేనపార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై ముస్లిం సోదరులు అలాగే ఇతర పార్టీల నాయకులు డా.హరి ప్రసాద్ అధ్వర్యంలో జనసేన కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జీడీ నెల్లూరు నియోజకవర్గం ఇంఛార్జి డా.పొన్నా యుగంధర్, జిల్లా సంయుక్త కార్యదర్శి బీగాల అరుణ, జనసేన నాయకులు నాగుర్, వెంకటేష్, షాజహాన్, రహంతుల్లా, చాంద్ భాష, నౌమున్, మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, జనసేన వీరమహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి




**ములుగు, (జనస్వరం) :** ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఆకుల సుమన్ ఆదేశాల మేరకు యువజన విభాగం ఉపాధ్యక్షులు కొలిపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో శనిగగుంట అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రెండు పడకల ఇల్లుని వెంటనే కేటాయించాలని అలాగే వారికీ ప్రస్తుతం తాత్కాలిక వసతి ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్యకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి జన్ను ప్రవీణ్, విద్యార్థి విభాగం కోర్డినేటర్ మాచర్ల రాజేష్, ములుగు నియోజకవర్గం నాయకులు కళ్యాణ్, రాజు, శ్రీను, మేకల పవన్ చందు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు



**కృష్ణా (జనస్వరం) :** కొండపల్లి మున్సిపాలిటీలో జనసేన పార్టీ నాయకులు అక్కల రామమోహన్ (గాంధీ) ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియపరచి వాళ్ళ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. రంజాన్ పండుగ సంద ర్భంగా యతిరాజుల ప్రవీణ్ ఆధ్వర్యంలో అక్కల రామమోహన్ రావు (గాంధీ) చేతులమీదుగా పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అక్కల సత్యనారాయణ, రాగాల నాని, సామల సుజాత, సిరి పురం సురేష్, రామాంజనేయులు, పగిడిపల్లి వెంకట్, ఎరుబండి నరసిం హారావు, రమేష్, ముస్లిం మత గురువు లు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరంలో మొక్కుబడిగా రోడ్డు నిర్మాణం పనులు

- **నత్తనడకన రోడ్డు నిర్మాణం పనులు**
- **గడువు ముగిసినా ఇటు అధికారుల్లోను, అధికార పార్టీ వారికి చలనం లేదు**
- **జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు)**



**విజయనగరం, (జనస్వరం) :** నగరంలోని అత్యంత జనాలతో రద్దీగా ఉండి ప్రాధాన్యత కలిగిన మయూరి జంక్షన్ నుంచి సీఎంఆర్ షాపింగ్ మాల్ వరకు చేపట్టిన రోడ్డు, సెంటర్ డివైడర్ నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్నాయని జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) సోమవారం అధికార పార్టీ జాప్యంపై ద్వజమెత్తారు. ఈ పనులకు సంబంధించిన అగ్రిమెంట్ గడువు ముగిసి మూడు నెలలు గడుస్తున్నా ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయని, అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు సకాలంలో జరగలేదని ఆరోపించారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే ఈరోడ్డులో నిర్మాణం పనులు నాణ్యత లేకుండా తూతూమంత్రంగా జరుగుతున్నాయని, ప్రస్తుతం ఈ రోడ్డుపై నడవలేక,వాహనాలను నడపలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రూ.92.10 లక్షల అంచనాలతో టెండర్లు పిలువగా రూ.83.33 లక్షలకు కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నారని, గత ఏడాది సెప్టెంబర్ 4వ తేదీన సాంకేతికపరమైన అనుమతులు ఇవ్వగా అక్టోబర్ 4వతేదీన అగ్రిమెంట్ కుదిరినా అగ్రిమెంట్ ప్రకారం ఈఏడాది జనవరి 19వతేదీన లోగా మూడు నెలలలో పని పూర్తి చేయాలని, అయితే గడువు ముగిసి మూడు నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగడం లేదని ద్వజమెత్తారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు నిర్మాణం పనులు మందకొడిగా జరుగుతున్నా! అసలు కాంట్రాక్టర్ ఎవరో తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. నగరంలో అభివృద్ధి పనులు జోరుగా చేపడుతున్నామని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఈ రోడ్డు నిర్మాణ పనులపై కన్నెత్తి చూడటం లేదు. సెంటర్ డివైడర్ నిర్మాణానికి చేపట్టిన సిమెంట్ పనులకు పూర్తిస్థాయిలో వాటరింగ్ కూడా చేయక ఫలితంగా డివైడర్ బీటలు వారుతుందన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే, సదరు అధికారులు చొరవ తీసుకొని మధ్యలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని జనసేన తరపున కోరుతున్నామని తెలిపారు.

## ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### రక్తదానం చేసిన జనసైనికులు



**తూర్పు గోదావరి (జనస్వరం) :** రాజోలు నియోజకవర్గం పొదలడ గ్రామ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పంచదార చినబాబు, మెడిచర్ల సతీష్, రావూరి సాయి, గెల్లీ స్వామి, ఇంటి తులసి, గెల్లీ రాము, సాధనల చిన్నారామ్, సాయి, దొండ సత్య ప్రసాద్, సీరిజినీదీ నాగ భాస్కర్ రక్తదానం చేశారు. జనసైనికులు మాట్లాడుతూ గ్రామంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పా టు చేసి ఇతరులకు ప్రాణాదానం కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఎటువంటి స్వచ్ఛంధ కార్యక్రమాలు చేసినా జనసేన పార్టీ తరుపున జనసైనికులు అండగా ఉంటామన్నారు.

## రంజాన్ రోజున పది పరీక్ష ముస్లింల హక్కులను హరించడమే



**చిత్తూరు (జనస్వరం) :** చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి ఎం. నాసీర్ మాట్లాడుతూ 30 రోజుల పాటు ఎంతో క్లిష్టమైన సరే సహనం, నిష్ఠతో ఉపవాసం ఉంటూ చివరగా ప్రతి ముస్లిం రంజాన్ పండుగను ఎంతో ఉల్లాసంతో జరుపుకుంటారు. రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో ప్రత్యేకమైందన్నారు. అటువంటి రంజాన్ రోజున ప్రభుత్వం యధావిధిగా 10వ తరగతి పరీక్షలు ఉంటుందని సర్కులర్ రిలీజ్ చేయడం ఎంతో సిగ్గుచేటని, ఇది ముస్లింల హక్కులను కాలేద్రోయటమేనన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మైనారిటీ లను ఒక ఓటర్ గానే చూస్తున్నారు, ముస్లింలకు ఎంతో ప్రత్యేకమైన రంజాన్ రోజున నిర్వహిస్తున్న 10 వ తరగతి పరీక్షను వాయిదా వేయాల్సిందిగా జనసేన పార్టీ తరపున కోరుతున్నామన్నారు.

## పంట పొలాల్లోని కాలువలను బాగుచేయండి

### రాజోలు జనసేన నాయకులు

**రాజోలు, (జనస్వరం) :** రాజోలు మండలంలో రెండు సంవత్సరాలుగా పంట కాలువలో పూడిక తీయని కారణంగా పొలాలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే రోజుల్లో పూడిక తీయకపోతే రైతులు పంటలను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని గుర్తించి రాజోలు గ్రామ ఎంపీటీసీ దార్ల కుమారి లక్ష్మి, వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనంద రాజు, మెరకపాలెం ఎంపీటీసీ పొన్నం నాగ దుర్గ కలిసి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ ఈశ్వర రావుకి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన ఎంపిటిసి దార్ల కుమారి లక్ష్మీ మాట్లాడుతూ కాలువలో నీరు ఉన్నా సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి రైతులకు ఏర్పడిందని, సాగునీరు పారాలంటే వెంటనే కాలువలో పూడిక తొలగించాలని, పనులన్నీ కూడా సకాలంలో పూర్తి చేసి వచ్చే పంట పనులు మొదలు అయ్యే లోపు రైతులకు నీరు అందేలా చేయాలని అధికారులకు తెలిపారు.



## మేడే సందర్భంగా సఫాయి కార్మికులతో జనసైనికులు



**హైదరాబాదు (జనస్వరం) :** మే డే సందర్భంగా కేపిహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ అధ్యక్షులు కొల్లా శంకర్ జనసైనికులతో కలసి టిఫిన్ విత్ సఫాయి కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలో గల జిహెచ్ఎంసి సఫాయి కార్మికులతో కలసి జనసైనికులు టిఫిన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా కొల్లా శంకర్ మాట్లాడుతూ నిత్యం మన పరిసరాలను శుభ్రం చేస్తూ మనల్ని మంచి వాతావరణంలో ఉంచే ఈ సఫాయి కార్మికుల సేవలను మరువలేమని, వారు చేసే ఈ సేవతోనే మనమందరం ఆరోగ్యంగా ఉంటున్నామన్నారు. కార్మికులకు అండగా అధినేత పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ఇరు రాష్ట్రాల్లో ప్రజలతో మమేకమవుతూ ఉంటారన్నారు. బాలాజీ నగర్ డివిజన్ ఉపాధ్య క్షుడు తుమ్మల మోహన్ కుమార్, కేపీహెచ్‌బీ 114 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ చరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి (కేబుల్) శ్రీనివాస్, జనసైనికులు పాల్గొన్నారు.

## యువత వలసల వలన రాష్ట్రంలో వృద్ధాప్య ఛాయలు పరచుకుంటున్నాయి

### దారం అనిత

**మదనపల్లి (జనస్వరం) :** మెరుగైన ఉపాధి లేక యువత ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్ళిపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో వయస్సు మళ్లిన వారే ఎక్కువగా ఉన్నారని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. ఆమె మాట్లాడుతూ మరో రెండు మూడు దశాబ్దాల్లో వృద్ధులు రాష్ట్రంగా అవుతుందన్నారు. రాష్ట్రంలోని సామాజిక ఆర్థిక పరిస్థితిని గమనిస్తే ఇదే జరగబోతుందని అర్థమవుతుందన్నారు. మంచి స్కూలు, మంచి ఆసుపత్రి, ఉపాధి కల్పించే పరిశ్రమలు ఐటీ లేకపోవడంతో మెరుగైన ఉపాధి జీవనం కోసం యువత ఇతర రాష్ట్రాలకు దేశాలకు వెళ్లి పోతున్నారన్నారు.. స్థిరపడుతున్నారు. దీని వల్ల రాష్ట్రంలో యువత క్రమంగా తగ్గుతున్నది. యువత తగ్గిపోయి పెద్ద తరమే ఇక్కడ మిగిలితే ఉత్పాదకత తగ్గిపోతుందని, సంపాదించే వాళ్ళు లేక డబ్బు చలామణి లేక ఆర్థికంగా రాష్ట్రం వెనుకబడి ఉండిపోతుందన్నారు. పల్లెటూర్లలో ఉత్పత్తి కేంద్రాలుగా మార్చి పరిశ్రమని పెట్టుబడిని ఆకర్షించి మెరుగైన ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, కొను గోలు శక్తి ఉంటుందన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం దిగిపోవాలి

**- రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు**
**- పవన్ కళ్యాణ్‌ని విమర్శించేందుకేనా మంత్రి పదవులు**
**- జనసేన రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత**



**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్రంలో జరుగుతున్న వరుస అత్యాచారాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలకు కనీస రక్షణ కల్పించలేని ప్రభుత్వం తక్షణమే దిగిపోవాలని జనసేన రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత డిమాండ్ చేశారు. బుధవారం ఆమె అనంతపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు దౌర్జన్యాలు నిత్యకృత్యం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని నివారించాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుండటంతో రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి అన్నారు. ప్రజా సమస్యలపై గళం ఎత్తుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని రాజకీయంగా ఎదుర్కోలేక అనవసర ఆరోపణలు చేయడం మంత్రులకు పరిపాటిగా మారిందన్నారు. అసలు పవన్ కళ్యాణ్‌ను విమర్శించేందుకే వీరికి మంత్రి పదవులు ఇచ్చారా అన్నట్టుగా ఉందన్నారు. తమ శాఖలపై పట్టులేని మంత్రులు తమ పదవులు కాపాడుకునేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. వైసిపి నేతలు తమ తీరు మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో వారికి గట్టి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గుండాల మురళి, జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు, వీర మహిళ కాశెట్టి సావిత్రి తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైసీపీ, టీడీపీల నుంచి చేరికలు



**విజయనగరం (జనస్వరం) :** బొండపల్లి మండలంలోని వెంద్రం గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన పడుతున్న తపన, కౌలు రైతుల సంక్షేమం కోసం ఆయన ప్రారంభించిన కౌలు రైతుల భరోసా యాత్ర, కార్యకర్తల కోసం ఆయన తీసుకువచ్చిన క్రియాశీలక సభ్యత్వం లాంటి నిర్ణయాలు నచ్చి, గజపతినగరం నియోజకవర్గ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ నాయకత్వంపై భరోసాతో ఆయన సమక్షంలో వైయస్సార్సీపి మరియు టిడిపి పార్టీకి చెందిన సుమారు 70 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఐదు మండలాల నుంచి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వేంద్రం గ్రామం ముఖ్య నాయకులు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఆదాల మోహన్ రావు, రవీంద్ర నాయుడు, మీడతానరవికుమార్, రాజేంద్ర, పండు, శ్రీను, ఆదినారాయణ, మహేష్, హరీష్, సంతోష్, నర్సింగరావు పాల్గొన్నారు.

## నూజివీడు జనసేనపార్టీ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు



**నూజివీడు, (జనస్వరం) :** రంజాన్ పర్వదినం సందర్భంగా నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలంలోని చెక్కపల్లి, గుడిపాడు మజీద్ లలో జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని కోరుతూ నమాజ్ లో పాల్గొని వారికి స్వీట్లు అందచేసి, ముస్లిం పెద్దలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పాశం నాగబాబు, బొట్ల నాగేంద్ర, వంశీ, మైనారిటీ జనసేన నాయకులు హసిఫ్, అహ్మద్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో పర్యటిస్తున్న జనసేన నాయకులు



**విశాఖపట్నం (జనస్వరం) :** పాడేరు మండలం డేగలవీధి గ్రామంలో జనసేన నాయకులు పర్యటించారు. గ్రామ ప్రజలతో సమావేశమవుతూ గ్రామస్తులు ముందుగా పంచాయితీ పరిధిలో గలా రోడ్లు, డ్రైనేజి, పంట కాలువకు సంబం ధించిన సమస్యలు పాడేరు, అరకుపార్లమెంట్ జనసేన పార్టీ ఇన్చార్జ్ వంపురు గంగులయ్యకు వివరించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ గంగులయ్య మాట్లాడుతూ మన ఓటుహక్కుతో ప్రజాస్వామ్యాన్ని నిర్దేశించుకునే దేశం మనది. ఈ ఓటుని డబ్బులకు అమ్ముకుని మన అభివృద్ధిని మనమే కాలరాస్తున్నాం. ఇప్పటివరకు మన ఓట్లతో ప్రజాప్రతినిధులుగా గెలిచిన నాయకులు మన సమస్యలపై కనీస అవగాహన లేదు. మండల కేంద్రానికి పట్టు మని పది కిలో మీటర్ల దూరం లేని ఈ గ్రామం రోడ్డు చూస్తే అర్థమౌతుంది. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతమైన రాజకీయాల వైపు ఆలోచన చెయ్యడం మంచిది. ప్రస్తుతం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ముందస్తుగా ఎందుకు ప్రకటించరు? ప్రకటించే సమయానికే దళారుల చేతికి పంట చేరిపోతుంది. పరోక్షంగా మధ్యవర్తులకు సహకరిస్తున్నారు. జీసీసీ ని నిర్వీర్యయం చేశారు. డబ్బులేని గిరిజన సంస్థగా మార్చేశారు గిరిజన అభివృద్ధికోసం ఐ.టి.డి.ఎ., ప్రజాప్రతినిధులున్నారు. కానీ వారి మొదటి కర్తవ్యమే మరిచారు. దేశం బాగుపడలంటే గ్రామసీమలు ముందు అభివృద్ధి చెందాలి కానీ పంచాయితీ అభివృద్ధి కోసం నిధులు లేవంటారు. సర్పంచ్ అధికారాలకు తిలోదకలిచ్చారు. ఇంకెక్కడి పంచాయితీ అభివృద్ధి జరుగుతుంది. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు పాంగి సూర్యారావు, నందోలి బాబూరావు, పల్లిబొయిన చిన్నారవు, గోరపల్లి విశేశ్వరావు, నందోలి రాంబాబు, కిల్లో చిట్టిబాబు, గోరపల్లి ప్రసాద్, రెగం రాధాకృష్ణ, మహిళలు, రేగం సోములమ్మ, దూరు రత్నాలమ్మ, పాంగి చెల్లమ్మ, నందోలి సోములమ్మ, గోరపల్లి నేలమ్మా, జనసేన ప్రచార కార్యదర్శి పాంగి వెంకటేష్, మండల అధ్యక్షులు నందోలి మురళి, ఉపాధ్యక్షులు సాలేబు అశోక్, సంతోష్, షణ్ముక్, తదితర జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సమస్యను పరిష్కరించండి
### జనసేనపార్టీ అధికార ప్రతినిధి రాహుల్ సాగర్



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం ప్రభుత్వ ఆసుపత్రి లో నెలకొన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స కొరకు రోజుకు కొన్ని వందల మంది వస్తూ ఉంటారని అందులో మరీ ముఖ్యంగా గర్భిణి స్త్రీ లు, జ్వరం వచ్చిన వాళ్లు, ప్రమాదానికి గురైన వాళ్లు ఎక్కువ శాతం ఆసుపత్రి లో అడ్మిట్ అవుతూ ఉంటారు. విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అధికారులు ఈ సమస్యనే గుర్తించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో జనసేన పార్టీ తరపున తీవ్రమైన ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు

**రాజోలు, (జనస్వరం) :** రాజోలు గ్రామంలో జనసేన పార్టీ రాజోలు వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు షేక్ ఇజ్రాయిల్ ఇంటిదగ్గర సోదరులను కలిసి అతిపవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో క్రమ శిక్షణ, దాతృత్వం, సోదర భావాన్ని పెంపొందించి, మనలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ఇస్లాం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మున్న, షా ఉద్దీన్, షేక్ బాబ్జి మొదలగు గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## పోలీస్ కేసులకు జనసేన పార్టీ భయపడదు
### రవి కుమార్ మిడతాన



**విజయనగరం (జనస్వరం) :** విజయనగర జనసేన నాయకులు రవి కుమార్ మిడతాన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు మా జన సేన అధినేతపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎందుకు కేసులు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టి భయభ్రాంతులు గురి చేస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. మీ ఓటమి త్వరలోనే చూస్తారు, ఆ భయంతో ఇలా కేసులు పెట్టి జనసేన పార్టీ నాయకులు మీద పోలీస్ కేసులు పెడితే సహించమని, మా జనసేన పార్టీ నాయకులు, దళిత నాయ కుడు మోహన్ రావు ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా ప్రజలకు తెలియజేస్తున్నారన్నారు. ఇలా మీరు చేసే తప్పులను ప్రశ్నిస్తే కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే జనసేన పార్టీ భయపడదన్నారు. మోహన్ రావుకి జనసైనికులు అందరూ తోడుగా ఉంటారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు గజపతి నగరం నియోజకవర్గంలో కేసులు పెట్టి భయపడే ప్రసక్తే లేదని,, ఇకనైనా ప్రజాస్వామ్య పద్ధతిలో మీరు ప్రజలు ఎన్నుకోబడ్డ ప్రభుత్వం, మీరు మంచి చేస్తే అభినందిస్తున్నామన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం తప్పుడు విధానాల్ని మార్చుకోవాలి తప్ప భయపెట్టి రాజకీయాలు చేయకూడదని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని మీకు తగిన బుద్ధి చెప్తారన్నారు.

## చిట్వేలి సమస్యలపై గళమెత్తిన జనసేన



**చిట్వేలి, (జనస్వరం) :** చిట్వేలి పట్టణంలో స్థానిక సమస్యలపై బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమశిల వెనుక జలాలు చిట్వేలికి వస్తున్నాయి, చిట్వేలి నుండి కోడూరు ప్రధాన రహదారి పనులు మొదలవుతున్నాయి వంటి వాగ్దానాలు కేవలం ప్రకటనలకు పరిమితమైయిందని కార్యరూపం దాల్చటం లేదని దుయ్యబట్టారు. అగ్రికల్చర్ హబ్‌గా ఉన్న చిట్వేలిలో రైతులు పండించిన పంటల కోసం కోల్డ్ స్టోరేజ్‌లు నిర్మించాలని కోరారు. అలాగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థి, విద్యార్థినులు కరెంట్ కోతల వలన ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం ముందు చూపు లేకపోవడమే విద్యుత్తు కోతలకు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాదాసు శివ, పురం సురేష్, కంచర్ల సుధీర్ రెడ్డి, కడుమురి సుబ్రమణ్యం, మురళి కృష్ణ, హరి ప్రసాద్, భరత్, లోకేష్, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి జనసేన పార్టీ, సేవా కార్యక్రమాలు



**విజయనగరం (జనస్వరం) :** శ్రీ శ్రీ శ్రీ నేరేళ్ల మాంబ పండుగ సందర్భంగా శృంగవరపుకోట జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు పెదిరెడ్ల రాజశేఖర్‌ని జననీరాజనంతో ఆహ్వానం పలికి విందు భోజనం ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా రాయుడి పేట గ్రామ జనసైనికుల ఆధ్వర్యంలో, వీలుపర్తి గ్రామ జనసైనికుల ఆధ్వర్యంలో పెదిరెడ్ల రాజశేఖర్ ఆర్థిక సాయంతో ఈ రెండు గ్రామాలలో డాన్స్ బేబీ డాన్స్ అను కార్యక్రమంను సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఇదే స్టేజ్ పై జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ భావజాలాన్ని ప్రజలకు వివరించి, జనసేనాని పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేసే బాధ్యత మీరు తీసుకోవాలని ప్రజలకు తెలియజేసారు. ఈ రెండు గ్రామాల నుంచి 60 మంది యువకులు పెదిరెడ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. పెదిరెడ్ల రాజశేఖర్ మాట్లాడుతూ జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. అలాగే జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. పెదిరెడ్ల రాజశేఖర్‌ను జనసేన పార్టీలో జాయిన్ అయిన యువకులు శాలువతో సన్మానించి జనసేన పార్టీకి తమవంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### పాలకుర్తి జనసేన నాయకులు మేడిద ప్రశాంత్



**పాలకుర్తి, (జనస్వరం) :** పాలకుర్తి మండల కేంద్రములోని బొమ్మెర గ్రామం లోని ఐకేపీ సెంటలోని తడిసిన రైతుల వడ్లను పరిశీలించడం జరిగింది. అనంతరం మేడిద ప్రశాంత్ మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యన్ని ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనాలని డిమాండ్ చేశారు. జరిగిన ధాన్యం నష్టానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోచ్చవాలా ఆలస్యం వలననే, త్వరిత గతినా కొనుగోళ్లు జరుగకపోవడం వలననే, కొనుగోలు కేంద్రాలలో వడ్లు ఎండబోసుకొని వేచి చూడడంతోనే ఇంత పెద్ద ఎత్తున అకాల వర్షాలతో రైతులకు నష్టం వచ్చింది. దీనికి పూర్తి భాద్యులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విధానలే కారణమని మేడిద ప్రశాంత్ ఆవేదన వ్యక్తంచేశారు.

## మృతుల కుటుంబానికి జనసేన నాయకులు పరామర్శ



**అరకు, (జనస్వరం) :** విద్యుత్ శాఖ కాలనీలో భార్య భర్తలు విద్యుత్ ఘాతాంతో గుర్రై మృతి చెందిన గొల్లోరి దొంబు, భార్య గొల్లోరి పార్వతి కుటుంబాన్ని బుధవారము జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో గల కంఠ బౌన్సో గూడాలో వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబానికి పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సాయి బాబా, మాదల శ్రీ రాములు, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం వీధిలో ఉన్న డ్రైనేజ్‌ని పరిశీలించారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జనసైనికులు సంతోషి, గతుం.లక్ష్మణరావు, కిల్లో రాజా భరత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులు ఆత్మీయ సమావేశం



**పాలకొండ, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా పాలకొండ మండలంలో జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో వడమ గ్రామ జనసైనికులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ పంట నష్టం వచ్చి చనిపోయిన కౌలు రైతులకు లక్ష రూపాయల చొప్పున 3000 మంది కౌలు రైతులకు 30 కోట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారని జనసైనికులకు తెలియచేస్తూ, ఈ కార్యక్రమాలు ప్రజలకు చేరువ అయ్యేలా జనసైనికులు భాద్యత తీసుకోవాలి అని తెలియచేయడం జరిగింది.

## జనసైనికుడి కుటుంబాన్ని పరామర్శ

**అరకు (జనస్వరం) :** అనంతగిరి మండలంలో చిట్టం మురళి ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కొత్తూరు గ్రామంలో పల్లి కనకరావు అనే జన సైనికుడు జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నాడు అయితే ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కింద పడి మరణించారు. అనంతగిరి మండలం జనసేన పార్టీ నాయకులు నియోజవర్గం స్థాయి నాయకులు కొత్తూరు గ్రామంలో ఆ బాధితురాలిని పరామర్శించారు. ఆ కుటుంబానికి జనసేనపార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొర్రా ప్రవీణ్ కుమార్, కొనేడీ లక్ష్మణరావు, బంగారు రామదాసు, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ సింగ్, నంతగిరి మండల నాయకులు కొర్రాచెట్టి విజయ్ కుమార్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేతపై ఎమ్మెల్యే వెంకట్రామి రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

### గుంతకల్లు జనసేన నాయకులు

**గుంతకల్లు, (జనస్వరం) :** గుంతకల్లు పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న 3,000 వేల మంది కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో మొదటి విడతగా 5 కోట్ల తన సొంత నిధులను వెచ్చించి ఒక్కొక్క కౌలురైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు అండగా మేమున్నామని "కౌలురైతు భరోసా యాత్ర" మొదలెట్టినప్పుడు నుండి ఆ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన రావడంతో వైసీపీ నేతల్లో అలజడి మొదలైంది. అప్పటినుండి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తున్న వైసిపి నాయకులను తీవ్రంగా హెచ్చరిస్తున్నాం, మరీ ముఖ్యంగా గుంతకల్ శాసన సభ్యులు, వైసిపి కార్యకర్తల సమావేశంలో కళ్యాణ్‌పై మాట్లాడిన చౌకబారు విమర్శలను ఖండించారు. మా నాయకుడు ప్యాకేజీ తీసుకుని ఉంటే ప్రభుత్వం మీది పోలీసులు మీ వాళ్ళు నిరూపించండి లేదా అర్థంలేని విమర్శలు మానుకోండి అని హితవు పలికారు. పామిడి మండలం నీలూరు, కొండాపురం గ్రామ కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే సంవత్సరాలు గడుస్తున్న ఆదుకున్న పాపాన పోలేదు మీరు, మీ ప్రభుత్వం కానీ మా నాయకుడు మనీలా గ్రామంలో జరిగిన "కౌలురైతు భరోసా యాత్ర" లో ఆ రెండు కుటుంబాకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున సహాయం చేసి భరోసా కల్పించారు. స్థానిక ఎమ్మెల్యే అయినా మీరు మాత్రం చేసింది శూన్యం. ఓట్లేసి గెలిపించిన ప్రజల మీద బాధ్యత లేని మీరెక్కడ సామాజిక బాధ్యతతో ఆపదలో ఉన్న రైతు కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో తన సొంత నిధులు 30 కోట్ల రూపాయలు దానం చేసి భరోసా కల్పిస్తున్న మా నాయకుడు ఎక్కడ ఇకనైనా ఇలాంటి చౌకబారు రాజకీయ విమర్శలు పక్కనపెట్టి నియోజకవర్గంలో అనేక



సమస్యలు ఉన్నాయి వాటిపై దృష్టి సారించండి లేదా రాబోయే ఎలక్షన్లో ప్రజలు మిమ్మల్ని గద్దె దింపి మీకు తగినశాస్తి చేస్తారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్, గుంతకల్, గుత్తి, పామిడి మండలాధ్యక్షులు కురువ పురుషోత్తం, పోతురాజుల చిన్న వెంకటేశులు, ఎం.ధనుంజయ్, వీరమహిళ సంధ్య, ఈరమ్మ జనసేన పార్టీ సీనియర్ నాయకులు బండి శేఖర్, సుబ్బయ్య, బోయ సురేష్, పాండు కుమార్, వీరేశ్, విజయ్ కుమార్ జిల్లా కార్య నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్. కృష్ణ, సోహెల్ నిస్వార్థ జనసైనికులు మధు, జిలాన్, మంజునాథ్, జగదీష్, అమర్ పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేత



**ఉండ్రాజవరం, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలోని ఉండ్రాజవరం మండలంలో చిలకపాడు గ్రామంలో రంజాన్ సందర్భంగా జనసేనపార్టీ తరపున గొడే రమేశ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు (30 కుటుంబాలకు) రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియా సౌజన్య మాట్లాడుతూ నెల రోజుల పాటు ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు అందజేస్తూ, ఆ అల్లా చల్లని దీవెనలతో అందరూ చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్నారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ మండల అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, అధికారంతో పని లేకుండా చిలకపాడు గ్రామంలో ప్రజల ప్రతి కష్టానికి మేమున్నాం అంటూ జనసైనికులు తమకు తోచినంతలో సహాయం చేస్తున్నారన్నారు. అలాగే రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్తున్నప్పుడు షేక్.మస్తాన్‌కి ఇరవై రోజుల క్రితం ప్రమాదవశాత్తూ మోచెయ్యి ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకుని అప్పటికప్పుడు జనసేన పార్టీ తరపున రూ.2000లు ఆర్థిక సహాయం చేసి, వాళ్లకి పార్టీ తరపున ఎటువంటి సహాయం కావాలన్న చెయ్యటానికి సిద్ధం అని హామీ ఇచ్చారు. జిల్లా సంయుక్త కార్యదర్శి సాదా వెంకట్, పందల పర్రు జనసెన నాయకులు ఎవెన్ఆర్, కర్రి వినోద్ కుమార్, గరిమెళ్ళ కొండల రావు, ఇంటి వెంకట్, కైగాల ప్రసాద్, హనుమంతు పండు, ఇర్రి మోహనకృష్ణ, నిమ్మకాయల మణికంఠ, చిలకపాడు జనసైనికులు భగవాన్, సురేష్ చిమ్మా, కార్తీక్ చండిక, తేజ చెల్లింకి, మణికంఠ, పవన్ అడ్డా, లాలి భాషా, షేక్ పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యురాలికి పరామర్శ

**అనంతపురం, (జనస్వరం) :** నగరంలోని రామకృష్ణ కాలనీలో నివాసముండే జనసేన పార్టీ క్రియాశీలక మహిళా సభ్యురాలు దేవరకొండ నారాయణమ్మ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి ఆధ్వర్యంలో డ్యూటీ డాక్టర్ను కలిసి రోడ్డు ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకొని జనసేన పార్టీ మీకు అండదండగా ఉంటుందని భరోసా కల్పించి, జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి మాట్లాడుతూ మీకు ఏం అవసరం వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అన్ని విధాలుగా అండదండలు అందిస్తానని తెలియజేసి, పరామర్శించి భరోసా కల్పించారు. ప్రమాదవశాత్తు గాయపడిన దేవరకొండ నారాయణమ్మకి తగిన జాగ్రత్తలతో మోకాలు సర్జరీ చేయాలని సర్జరీకి అటెండ్ అయ్యే డాక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళి, జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు, అవుకు విజయ్, నగర ఉపాధ్యక్షులు గ్రందే దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు రోళ్ల భాస్కర్, కమతం వెంకట నారాయణ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీర మహిళ కాశెట్టి సావిత్రి, జనసేన నాయకులు తోట ప్రకాష్, ఎంవీ శ్రీనివాసులు, మోపూరి కృష్ణ, పాలగిరి చరణ్ తేజ్, దండు హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన వీరమహిళ వివాహానికి ఆర్థిక సాయం



**అనంతపురం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత, జిల్లా నాయకులు పెండ్యాల హరి అనంతపురం అర్బన్ నియోజకవర్గం నారాయణపురం పంచాయతీ భువనేశ్వర్ నగర్‌కు చెందిన జనసేన కార్యకర్త సురేంద్ర, ప్రమీల దంపతుల కుమార్తె పద్మావతి వివాహానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. నూతన వధువు పద్మావతి మాట్లాడుతూ రెండు నెలల క్రితం మా నాన్న సురేంద్ర ఆకస్మికంగా మృతి చెందారని, దీంతో దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్న తమకు పెండ్యాల దంపతులు అండగా నిలిచారన్నారు. క్లిష్ట సమయంలో మా కుటుంబానికి అండగా నిలిచి, రెండు నెలల క్రితం మా కుటుంబానికి నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందించారన్నారు. ఆ తర్వాత వివాహ విషయం వారి దృష్టికి రావడంతో తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారన్నారు. ఇంటి ఆడబిడ్డగా పట్టు చీర కానుకగా ఇచ్చి, రూ 10,000 ఆర్థిక సహాయం చేశారని, ఇబ్బందుల్లో ఉన్న జనసేన కార్యకర్త కుటుంబానికి పెండ్యాల దంపతులు ఇస్తున్న చేయూత మరువలేనిదన్నారు. అనంతరం జనసేన రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా వీటిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. జనసేన కార్యకర్తలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళి, జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు, వీర మహిళ కాశెట్టి సావిత్రి, నాయకులు తోట ప్రకాష్, దండు హరీష్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్ విడుదల




**దర్శి, (జనస్వరం) :** రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు అండగా 30 కోట్ల రూపాయలను సహాయం చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి మద్దతుగా ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు టీమ్ పిడికిలి వారు రూపొందించిన పోస్టర్‌ను దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు షేక్ ఇర్షాద్ ఆవిష్కరించి దర్శి నియోజకవర్గంలో ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇర్షాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిన టీమ్ పిడికిలి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజంగా ఆ కౌలు రైతుల కుటుంబాలకు న్యాయం జరిగేందుకు పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి అనిర్వచనీయమైనదని ఇలాంటి నాయకుడికి ప్రజలందరూ అండ గా ఉండాలని ఇర్షాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి హరికృష్ణ, పుప్పాల వసంత్ పాల్గొన్నారు.

# జనసేన అధినేత రాకతో కదులుతున్న అధికార పార్టీ పునాదులు

**- శిరివెళ్ల రచ్చబండలో 130 మందికి రైతు భరోసా చెక్కులు పంపిణీ చేయనున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్**

**- జనసేన నాయకులు దాదిరెడ్డి మధుసూదన్**



**శిరివెళ్ల, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రైతు భరోసా యాత్ర పేరుతో నంద్యాల జిల్లాలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అధికారపార్టీ నాయకుల పీఠాలు కదులుతున్నాయని కర్నూలు జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ దాదిరెడ్డి మధుసూదన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడువేల మంది అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటే బాధిత కుటుంబ సభ్యులను సకాలంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం మొద్దునిద్ర అవలంభిస్తున్నదని కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఈ నెల 8న శిరివెళ్ల మండలంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి అదే సభలో నంద్యాల జిల్లావ్యాప్తంగా 130 మంది ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అందజేయ నున్నట్లు మధుసూదన్ తెలిపారు. పవన్ కళ్యాణ్ వస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకొని శిరివెళ్ళ మండలంలో కేవలం ఇద్దరు రైతులకు మాత్రమే బ్యాంకు ఖాతాలో జమ చేశామని వైసీపీ నాయ కులు చెప్పుకుంటున్నారన్నారు. ఇంతవరకు బాధి తుల కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి పరామర్శించని అధికార పార్టీ ఎమ్మెల్యేలు తగుదునమ్మా అంటూ రెండు రోజుల నుండి బాధిత కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి పలకరిస్తూ ఉన్నారంటే అది కేవలం మా నాయకుడు పవన్ కళ్యాణ్ వస్తున్నారనీ, ఎక్కడ జనం జనసేన వైపు మల్లుతారోనని అధికార పార్టీ నేతలలో టెన్షన్ మొదలైనట్లు సూచించారు. ఇంత కాలం ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఆత్మహత్యలకు పాల్పడిన బాధిత కుటుంబ సభ్యులకు ఏడు లక్షలు పరిహారం ఇస్తానన్న హామీనీ సైతం నిలబెట్టుకోలేకపోయింది అన్నారు. అధిక ధరలను నియంత్రించకుండా మహిళలపై దాడులను అరికట్టకుండా రైతులకు మద్దతు ధర పెంచకుండా కాలయాపన చేసిన అధికార పార్టీకి జనసేన పార్టీ నుండి ప్రజల మద్దతుతో గుణపాఠం తప్పదని దాదిరెడ్డి మధుసూదన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేట పర్యటించిన జనసేన నాయకులు



**రాజంపేట, (జనస్వరం) :** కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కొరకు సిద్ధవటం మండలంలోని గ్రామాలలో జనసేన నాయకులు పర్యటించారు. మొట్టమొదటిగా వెంగటాయపల్లి పంచాయతీ నుంచి శ్రీకారం చుట్టారు. ఆ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం వల్ల ఆ గ్రామ ప్రజలు వారి సమస్యలు తెలియజేస్తూ మాకు 10కెమీల దూరంలో కడప వుంటే రహదారి లేక 40కెమీలు సిద్ధవటం వయా భాకరాపేట మీదుగా ప్రయాణం చేయవలసి వస్తుందని తెలిపారు. మాకు ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేయించాలని గ్రామ ప్రజలు జనసేన నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఖచ్చితంగా జనసేన పార్టీ మీ పక్షాన పోరాడుతుందని, లేని పక్షంలో పవన్ కళ్యాణ్ సీఎం అయిన వెంటనే మీ రహదారి ఏర్పాటు చేయిస్తామని మాట ఇచ్చారు. అంతేకాకుండా 14,15 ఆర్థిక సంఘం, వెనుకబడిన ప్రాంతం కింద ఈ ఏడాది మీ పంచాయతీకీ 10లక్షల రూపాయలు కేంద్రం కేటాయిస్తే కేవలం లక్షరూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్టు చూపిస్థున్నారని మిగతా డబ్బులు ఎక్కడికి పోయాయని గ్రామ ప్రజలు సర్పంచ్ ని నిలదీయాలని జనసేన నాయకులు చెప్పడం జరిగింది. జనసైనికులతో పార్టీ బలోపేతంపై చర్చిస్తూ గ్రామ భూతు కమిటీలు ఏర్పాటు చేసి ఈ పంచాయతీలో పార్టీని బలోపేతం చేయాలని దిశా నిర్ధేషించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు మాజీ ఆర్టీసీ ఎండీ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ సీనియర్ నాయకులు సాయిక్రిష్ణ, సిద్ధవటం మండల నాయకులు కొట్టే. వెంకట రాజేష్, సిద్ధవటం పంచాయతీ వార్డుమెంబర్లు పసుపు లేటి కళ్యాణ్, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## తాగు నీటి సదుపాయం కల్పించాలి

**అరకు (జనస్వరం) :** పెదబయలు మండలం వనభంగిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జాగరపు పవన్ కుమార్ మాట్లాడుతూ సుమారు వంద కుటుంబాలకు పైగా జీవిస్తున్న అప్పటికీ గత రెండు సంవత్సరాలుగా త్రాగు నీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పలుమార్లు ఉన్నత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఎవరు కూడా స్పందించడం లేదన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చుక్క నీరు కోసం మహిళలంతా కొట్టుకు చస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని లేనిపక్షంలో మండల కేంద్రంలో ఖాళీ బిందెలతో ధర్నా చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాంబాబు, వీరేశ్, చేనాపతి రత్నమ్మ, రాణి, అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా యాత్ర ప్రచార గోడ పత్రిక విడుదల



**కర్నూలు (జనస్వరం) :** పట్టణంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రకు సంబంధించిన ప్రచార గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న 3000 మంది కౌలు రైతులకు అండగా నిలవడం కోసం రైతు భరోసా యాత్ర చేస్తూ, చనిపోయిన కౌలు రైతు కుటుంబ సభ్యులకు ఒక కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున తన సొంత కష్టార్జితాన్ని పవన్ కళ్యాణ్ ఇస్తున్నారు. గత నెలలో అనంతపురం జిల్లా అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలో సహాయం అందించారని అత్యధికంగా కౌలు రైతులు ఆత్మహత్య జిల్లా ఉమ్మడి కర్నూలు జిల్లా అని ఈ నెల 8 ఆదివారం రోజున ఉమ్మడి కర్నూలు జిల్లా శిరివెళ్ళ మండలంలో రైతు భరోసా యాత్ర పవన్ కళ్యాణ్ చేపట్టనున్నారని శిరివెళ్లలో రచ్చబండ కార్యక్రమం చేపడుతున్నారు. పవన్ కళ్యాణ్ చనిపోయిన కౌలు రైతు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 130 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. గత ప్రభుత్వాల మాదిరే ఇప్పుడున్న ప్రభుత్వం కూడా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన రాష్ట్రప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ విషయం పైన స్పందించి విషయం తెలిసిందే. రాష్ట్రంలో కొన్ని చోట్ల మాత్రమే ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు డబ్బులు వేస్తున్నారని తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఎంత మంది కౌలు రైతులు చనిపోయారో పూర్తి సమాచారం సేకరించి అందరికీ సహాయం చేయాలన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం రైతులను విస్మరించడం తగదని 2024 లో రైతులకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అధికారం లేకపోయినా ప్రజల పక్షాన నిలబడే నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. శిరివెళ్ల లో జరుగుతున్న రచ్చబండ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజిత్, పృధ్వి, పెద్దయ్య, కాశీం, కిరణ్ రెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**కృష్ణా (జనస్వరం) :** పిడుగుపడి మృతి చెందిన బాలుడు గంధం శంకరయ్య తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను కలిసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలకు అనుగుణంగా కుటుంబానికి జనసేన పార్టీ తరపున జనసైనికులతో కలిసి 12,000 ఆర్థిక సాయం అందించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకులు రోసనూరు సోమశేఖర్, అనంతరం దొరవారి సత్రం మండల ఎమ్మార్వోని కలిసి, ఉన్న ఒక్క కొడుకుని కోల్పోయి నిరుపేదరికాన్ని అనుభవిస్తూ పూర్తిగా దుఃఖంలో కూరుకుపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు.

## మైథాన్ కంపెనీ దాష్టీకాన్ని వ్యతిరేకిస్తూ డిస్ట్రిక్ట్ లేబర్ అధికారికి వినతిపత్రం అందజేత



**బొబ్బిలి, (జనస్వరం) :** బొబ్బిలి నియోజకవర్గం బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో గల మైథాన్ కంపెనీ దాష్టీకాన్ని వ్యతిరేకిస్తూ డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ని విజయనగరంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు కలిసి కంపెనీ చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. అలాగే కార్మికులు అన్యాయానికి గురౌతున్నారని కంపెనీ యాజమాన్యం కార్మికులను రోడ్డున పడేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.మురళి, జయేష్, కళ్యాణ్ తదితర జనసేన నాయుకులు కూడా పాల్గొన్నారు.

## జనసేనలోకి యువకులు చేరికలు



**శృంగవరపుకోట, (జనస్వరం) :** వేపాడ మండలంలోని వీలుపర్తి, రాయుడు పేట గ్రామాల్లోని కొంతమంది యువకులు జనసేనపార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేన నాయకులు పెదిరెడ్డి రాజశేఖర్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ వేపాడ మండలంలో వీలుపర్తి, రాయడు పేట గ్రామాల్లో జనసేన కార్యక్రమాలును ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడంతో రెండు గ్రామాల యువత పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. అలాగే పార్టీలోకి చేరిన యువత మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని, 2024లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆచంట (జనస్వరం) :** ఆచంట నియోజకవర్గం వల్లూరులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్కి జనసైనికుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ పశ్చిమగోదావరిజిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ నెల 8 వ తారీఖున కర్నూలు జిల్లాల్లో పర్యటించి ఆత్మహత్యలు చేసుకున్న 130 కౌలు రైతు కుటుంబాలకు ప్రతీ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ ఐనా, ఏ రాజకీయ నాయుకుడైనా ప్రజల్లోకి వస్తు మేము అధికారంలోకి వస్తే అది చేస్తాం, ఇది చేస్తాం అని కల్లబొల్లి హామీలతో ప్రజలను మోసంచేస్తున్నారని పవన్ కళ్యాణ్ మాత్రం ప్రజల్లోకి వస్తూ రాష్ట్రంలో ఎవరైతే అప్పుల భాదలు భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబాలకు మనోధైర్యం నింపుతున్నారు. వారి పిల్లల భవిష్యత్తు కోసం తక్షణ సాయంగా ప్రతీ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నారని రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆత్మహత్యలు చేసుకున్న 3000 కుటుంబాలకు లక్ష రూపాయలు చొప్పున ముప్పై కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. పవన్ కళ్యాణ్ తన కష్టారిజితం ఐదు కోట్ల రూపాయలు ఇచ్చారన్నారు. అందుకు పవన్ కళ్యాణ్కి రైతుల సమక్షంలో జనసేనపార్టీ నాయుకులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు తోట తాతాజీ, కడిమి శ్రీనివాస్, యేడిద తేజా విగ్నేష్, పంపన శ్రీనివాసరావు, మాదాసు సత్యనారాయణ, తోట ఫణిద్ర, కడిమి ఉమా మహేశ్వరావు, ప్రసాద్, మోహన్ బాబు, బొక్క జైన్, మొదలగువారు పాల్గొన్నారు.



# జనం అంటే జగన్ కు అంత భయం ఎందుకు?

- జగన్ అప్పట్లో ముద్దులు, ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నాడు
- శ్రీవారి మెట్టు మార్గం ప్రారంభించేందుకు సీఎం ఎందుకు రాలేదు?
- ఏడుకొండల వెంకన్నపై జగన్ కు మమకారం లేదా?
- రాబోయే రోజుల్లో వైకాపా కనుమరుగు కాయం
- అందుకే గాల్లో వచ్చి గాల్లోనే వెళ్లిపోయాడు
- తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్




**తిరుపతి, (జనస్వరం) :** విద్యా దీవెనతో పాటు పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలపై తిరుపతికి విచ్చేసిన సీఎం జగన్ సాగిస్తున్న (వైసీపీ దోపిడీ పాలన) పై ప్రజలకు భయపడి (రోడ్డు మార్గాన్ని) వదిలి, గాలిలో నేరుగా ఫ్లైట్, హెలికాప్టర్ లతో సీఎం సభాస్థలికి చేరుకోవడం మహిళా పొదుపు సంఘాలను, ఇంటర్ విద్యార్థులను సభకు హాజరు కావాలని ఆంక్షలు విధించి బ్లాక్మెయిల్ చేయడం అత్యంత హేయమైన చర్యగా జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ విమర్శించారు. ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా మధ్య జనసేన నాయకులు రాజారెడ్డి, మధుబాబు, రాజేష్ యాదవ్, సుమన్ బాబు, హేమ కుమార్, ముక్కు సత్యవంతుడు, ఈశ్వర్ రాయల్, కృష్ణ, గోపి, లోకేష్, హరి నాయక్ తదితరులతో కలిసి కిరణ్ మాట్లాడుతూ సాధారణంగా గతంలో సభకు వచ్చిన వారికి డబ్బులు పంచె వారు. ఇప్పుడు సభకు రాకుంటే ఫైన్ వేస్తామని హుకుం జారీ చేయడం హాస్యాస్పదమన్నారు. దీనికి నిదర్శనం సభను వదిలి గోడ దూకి పారిపోయేలా కాపలా కాచిన, వాలెంటర్లు సాక్ష్యమన్నారు. 10 పబ్లిక్ పరీక్షల పేపర్లు లీకేజీ వ్యాపారంగా మార్చేశారని ఆరోపించారు. ఇందులో డీబార్ అయిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉండటం వైసీపీ ప్రభుత్వం పాలన (యధా రాజా తథా ప్రజా) అన్నట్లుగా ఉందని జగన్ పాలనపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికన్నా సీఎం కార్యాలయం నుంచే ఆన్లైన్లో ప్రారంభోత్సవ సభ కార్యక్రమాలు ముగించి ఉంటే భారీ ఖర్చు మిగిలి ఉండేదని విమర్శించారు.

## తేజస్విని కుటుంబానికి జనసేన అండగా ఉంటుంది

- అత్యాచారం చేసి చంపిన నిందితులకు కఠినమైన శిక్ష పడే విధంగా జనసేనపార్టీ తరుపున పోరాడతాం
- రాయలసీమ జనసేనపార్టీ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత



**గోరంట్ల, (జనస్వరం) :** ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్ల మండలానికి చెందిన విద్యార్థి తేజస్వినిని మానవ మృగాలు అత్యంత దారుణంగా అత్యాచారం చేసి చంపేశారు. ఈ విషయం తెలుసుకున్న రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఆ తర్వాత నిందితులకు కఠినమైన శిక్ష పడే విధంగా బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెండ్యాల శ్రీలత పాల్గొని గన్ కంటే ముందుగా జగన్ వస్తాడన్న అధికార పార్టీ వాళ్ళు రాష్ట్రంలో మహిళలపై ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోతుందని, ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని మహిళలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని దిశ చట్టాన్ని కఠినంగా అమలు చేసి ఈ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను ప్రభుత్వం ఇప్పటికైనా అరికట్టాలని జనసేన పార్టీ తరఫున కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్, చిలమత్తూరు మండల అధ్యక్షులు వెంకటేష్, అనంతపురం నగర కార్యదర్శి జక్కి రెడ్డి పద్మావతి, వీర మహిళలు కాశెట్టి సావిత్రి, శ్రీదేవి, జనసేన నాయకులు, మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొని బాధితురాలికి అండగా నిరసన తెలపడం జరిగింది.

## జనసేన కౌలు రైతు భరోసా యాత్రను జయప్రదం చేయండి




**కర్నూలు (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అండగా నిలబడి చేస్తున్న జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్ర మే 8 న కర్నూలు జిల్లా శిరివెళ్ళ గ్రామంలో జరిగే రచ్చబండకు జిల్లా నలుమూలల జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఎమ్మిగనూరు జనసేనపార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు ఇంచార్జి రేఖగౌడ్ ఆదేశాల మేరకు జనసేనపార్టీ కార్యాలయం దగ్గర పిడికిలి టీమ్ పోస్టర్లను జనసేన నాయకులు గానిగ బాషా, రవి ప్రకాష్, యలప్ప, మబాషా, విడుదల చేశారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది కౌలు రైతులు చేసిన అప్పులు తీర్చుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నా రైతు కుటుంబాలను ధైర్యం చెప్పి అండగ నిలబడటంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ రైతు భరోసా యాత్ర ద్వారా కుటుంబాలకు మనోధైర్యాన్ని నింపి అండగా వుంటామని భరోసా కల్పిస్తుంటే వైసిపి నాయకులకు జనసేన మంచి చేయడం మింగుడు పడటం లేదని అందుకే మంత్రులతో దాడులు చేయిస్తున్నారని తెలిపారు. దాదాపు రాష్ట్రంలో మృత్తి చెందిన 3 వేల మంది కౌలు రైతులకు 30 కోట్ల మేరకు సహాయం అందించడానికి జనసేనపార్టీ ప్రణాళికలు సిద్ధం చేస్తుంటే రాష్ట్రంలో ఉన్న మంత్రులు పని కట్టుకొని బూతులు వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రైతులకు భరోసా కల్పించడం కోసం కర్నూలు జిల్లాలో మే 8వ తేదీ నిర్వహించే శిరివెళ్ల రచ్చబండకు జనసేన కార్యకర్తలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

## కోవెలకుంట్లలో తాగునీటి సమస్యను పరిష్కరించండి



**కర్నూలు (జనస్వరం) :** కోవెలకుంట్ల పట్టణంలో త్రాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని జనసేన నాయకులు అధికారులను కోరారు. జనసేన నాయకులు మాట్లాడుతూ కోవెలకుంట్లలో తాగునీరు 8 బోర్లు, ఒక డైరెక్ట్ పంపింగ్, ఆర్డబ్ల్యూఎస్, ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ద్వారా సరఫరా అవుతుంది. అయితే మినరల్ వాటర్ ప్లాంట్స్ లో నీటి సుద్ధి సరిగా చేయకపోవడం అలాగే కొన్ని ప్లాంట్స్ చెడిపోవడం వల్ల తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా పట్టణంలోని దాసరి వీధి, సుంకులమ్మ దేవాలయం సమీపంలో, ఇందిరమ్మ కాలనీలో అలాగే మరికొన్ని చోట్ల వాటర్ ప్లాంట్స్ లేకపోవడం వల్ల తాగు నీటి కోసం ప్రజలులు దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. అలాగే ప్రైవేట్ ప్లాంట్ నుంచి వచ్చే నీటిని కొని వినియోగించుకుంటున్నారు. తాగు నీటి సరఫరాకు చాలా వనరులు ఉన్నప్పటికీ ప్రైవేట్ ప్లాంట్స్ ద్వారా నీటిని కొనుక్కోవడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. మినరల్ వాటర్ ప్లాంట్స్ లో సరిగా నీటిని శుద్ధి చేయకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొన్ని ప్లాంట్స్ దగ్గర టైల్స్ ఏర్పాటు చేయకపోవడంతో కలుషితమైన వాతావరణం నీటి సరఫరా జరుగుతోంది. పట్టణంలో త్రాగు నీటి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందు లను జనసేన నాయకులు గ్రామ పంచాయతీ ఈఓ బాలఆంజనేయులు, ఉప సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని జనసేన నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులను కోరడంతో వారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నబాబు, నాయకులు పత్తి సురేష్ బాబు, గురప్ప, బోధనం ఓబులేసు, నాగప్రసాద్, చిన్న కిట్టు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించండి

### వినతి పత్రం అందించిన జనసేన నాయకులు



**ఎమ్మిగనూర్ (జనస్వరం) :** జనసేన పార్టీ ఎమ్మిగనూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న విద్యుత్ సమస్యపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ బాలయ్య జనసేన నాయకులు దాదిరెడ్డి మధుసూదన్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, రాష్ట్ర చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్ మండల ప్రధాన కార్యదర్శి బజారి మాట్లాడుతూ ఎమ్మిగనూరులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో రోజుకు కొన్ని వందల మంది చికిత్స కొరకు వస్తుంటారని అలాంటి సందర్భంలో విద్యుత్ కొరత ఉండడం ఎంతో పుణ్యమని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా అధిక సంఖ్యలో నర్సులు, వార్డ్ బాయ్ సెక్యూరిటీ లేకపోవడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యల్ని పరిష్కరించే వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ వెంకటేష్, కృష్ణ, మంజు రాజశేఖర్, వినయ్, బద్రి, శివ, బాలు, శీను, రామాంజి, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని మైనారిటీ ఆడబిడ్డకి అండగా నిలిచిన గల్ఫ్ సేన




**చిత్తూరు, (జనస్వరం) :** చంద్రగిరి నియోజవర్గం దామలచెరువు పంచాయతీ లోని మౌలాలి పేట వీధిలో నివసిస్తున్న తల్లి తండ్రి లేని దిల్ షాద్ అనే యువ తి గత భారీ వర్షాల కారణంగా ఉన్న చిన్న పూరిగుడిసెను సైతం పోగొట్టు కుంది. అధికారంలో ఉండి పదవులు అనుభవిస్తున్న వైసీపీ నాయకులు సామాన్య ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదు. కానీ జనసేన నాయకులు చిత్తూరు జిల్లా కార్యదర్శి నాసీర్ మరియు దామల చెరువు జనసైనికులు ఆమెకి జనసేన పార్టీ తరపున ఆమెకి ఇల్లు కట్టివ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని చంద్రగిరి నియోజకవర్గంకి చెందిన ఎన్.ఆర్.ఐ.నాయకులు కంచన శ్రీకాంత్ దృష్టికి తీసుకువెళ్లారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కంచన శ్రీకాంత్, వారి మిత్రబృందం కె.డి.వి.స్. నారాయణ, పెంచల రాజు, కోలా మురళి, అల్లం ప్రేమ్ రాయల్, జగిలి ఓబులేసు, చందు రాయల్, కుంచ నగేష్, ప్రేమ్ శ్రీహరి, కొమ్మినేని బాలాజీ, రెడ్డి చెర్ల ఆంజనేయులు, ఆకుల సుమన్, పసుపులేటి రాజేష్, బుర్ర శివశంకర్, అక్కంగారి చలపతి, సుగుణ కలసి రూ. 30000లు ఆర్థిక సాయం చేసారు. ఈ సందర్భంగా కంచన శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా స్థాపించిన పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. ఎక్కడ ప్రజలు కష్టాల్లో వుంటారో, ఎక్కడ ఆర్తనాదాలు వినిపిస్తాయో అక్కడ వారిని ఆదుకోవాడానికి జనసేన పార్టీ ఉంటుందని తెలియజేసారు.

## సర్పంచ్ ను భర్తరఫ్ చేయాలి

### జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందించిన జనసేన నాయకులు

**విజయనగరం (జనస్వరం) :** విజయనగరం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు డొల రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. జనసేన నాయకుడు అదాడ మోహన్ రావుపై తప్పుడు కేసు పెట్టి, పోలీసు వారిని తప్పుదోవ పట్టిస్తూ, మా నాయకుడు పరువు భంగం కలిగించినందుకు, ఆమెపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటారని కోరుకుంటున్నామన్నారు. వైసీపీ రాజకీయ పార్టీ ద్వారా సర్పంచ్ గా ఎన్నికయ్యాను అని చెబుతూ వశి పార్వతి భర్త రాము విజయనగరం జిల్లా, జామి మండలం జాగారం గ్రామం, పంచాయతీ నిధులను దుర్వినియోగ పరుస్తూ, గ్రామ అభివృద్ధి, సంక్షేమం పట్టించుకోకుండా, తన పరిధిలో ఉన్న అధికారులను బెదిరిస్తూ, నిధులు దుర్వినియోగపరుస్తున్నారన్నారు. జాయింట్ కలెక్టర్‌కి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆమెపై విచారణ జరిపి చెక్ పవర్ రద్దుచేసి, సర్పంచ్ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరుచున్నామన్నారు.



# సిరివెళ్లకు పవన్ కళ్యాణ్ రాకతో వైసీపీలో వణుకు

**- జనసేనాని రాకతో వైసీపీకి కౌలురైతులు గుర్తుకు వచ్చారా?**

**- జనసేన నాయకులు మైలేరి మల్లయ్య**




**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ 8వ తేదీ ఆదివారం ఆళ్లగడ్డ నియోజకవర్గం, సిరివెళ్ల గ్రామానికి రచ్చబండ కార్యక్రమంలో ఆత్మహత్య చేసుకున్న 130 కౌలు రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేస్తారని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మూడు వేల మంది కౌలు రైతులు అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్నారని, ఈ ఆత్మహత్యలకు ప్రత్యక్షంగా వైసీపీ కారణం రైతు దేశానికి వెన్నెముక రైతన్న అప్పులబాధతో చనిపోతుంటే రైతు బతికి ఉన్నప్పుడు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించని ప్రభుత్వం, ఎరువుల ధరలను తగ్గించని ప్రభుత్వం రైతులు చనిపోయిన తర్వాత ఏడు లక్షల రూపాయలు ఇస్తాను అనడం సిగ్గుచేటని తెలియజేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 50 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, పవన్ కళ్యాణ్ సిరివెళ్ల గ్రామానికి వస్తున్నారని తెలియగానే స్థానిక ఎమ్మెల్యే సిరివెళ్లకి వెళ్లి ఒక రైతు కుటుంబానికి చెక్కు ఇవ్వడానికి వెళ్లారంటే జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ వస్తున్నారు అని భయంతో ఇప్పుడు మీకు కౌలు రైతులు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. గత ఎన్నికలలో రెండు చోట్లా ఓడించబడిన వ్యక్తి ఆళ్లగడ్డలో జనసేన పార్టీ ఎక్కడుందన్న వ్యక్తులకు జనసేన సత్తా ఏమిటో సిరివెళ్ల రచ్చబండ కార్యక్రమంతో తెలుస్తుందని తెలియజేశారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి కౌలు రైతు కుటుంబానికి ఏడు లక్షల రూపాయలు తక్షణమే అందేలా రైతు కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని అలాగే కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు కూడా మంజూరు చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరివెళ్ల గ్రామంలో జరగబోయే రచ్చబండ సభలో ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసైనికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య, మద్దిలేటి యాదవ్, గుర్రప్ప, నరేంద్ర యాదవ్, ప్రసాదు, తిమ్మరాజు యాదవ్, చాకలి నరసింహ, ఆంజనేయులు, రాజారాం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై వేధింపులు, అత్యాచారాలు, హత్యలు ఆపండి

### కదిరి జనసేనపార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్



**కదిరి, (జనస్వరం) :** రాష్ట్రంలో వరుసగా మహిళలపై అత్యాచారాలు, హత్య లు, వేధింపులు తారా స్థాయికి చేరుకున్న మహిళా హోమ్ మినిస్టర్‌గా ఉండి కూడా, ఆమె వాటిని ప్రోత్సహించేలాగా మాట్లాడే తీరు చాలా బాధాకరం. మహిళలపై జరుగుతున్న దాడులకు వారి తల్లిదండ్రులే కారణమని మహిళ హోమ్ మినిస్టర్ మాట్లాడం చాలా సిగ్గుచేటని, ఈ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామనీ జనసేనపార్టీ కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలి యజేశారు. పోయిన వారంలో రేపల్లెలో జరిగిన సంఘటన, అలాగే విజయ వాడలో మానసిక పరిపక్వత లేని ఒక మహిళపై అఘాయిత్యం, కొల్లూరు, తిరువూరులలో జరిగిన సంఘటనలు, నిన్నటి రోజున గోరంట్ల మండలంలో జరిగిన అత్యాచారం ఆపై హత్య దానిని ఆత్మహత్యగా చిత్రీకరించిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే మహిళా మంత్రులు కేవలం ముఖ్యమంత్రి భజన కాకుండా వారి శాఖలపై శ్రద్ధ చూపించి, ప్రజలకు న్యాయం చేయాలని కదిరి జనసేన పార్టీ తరఫున తెలియజేసుకుంటున్నామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి కూడా ప్రతిపక్షాలపై లేనిపోని ఆరోపణలు మానుకొని, మహిళలపై జరుగుతున్న దాడులను పార్టీల పరంగా కాకుండా ఏ పార్టీ వ్యకులైన నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠినంగా శిక్షించాలని, మళ్ళీ మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా వాటిని నిరోధించాలని తెలియజేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

**మంత్రాలయం (జనస్వరం) :** మంత్రాలయం నియోజకవర్గంలో ఇంచార్జ్ బి. లక్ష్మన్న ఆధ్వర్యంలో టీం పిడికిలి వారు రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాత్తు అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు బాసటగా ఒక్కో రైతు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున అందిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు. ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి జనసేన నాయకుడు రాజా మైలవరపు ఈ పోస్టర్లను అందించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.




## భావనపాడు పోర్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్ ను అడ్డుకున్న పోలీసులు



**టెక్కలి, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా భావనపాడు పోర్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి వెళ్తున్న టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్ ను అడ్డుకున్న పోలీసులు. ప్రజాభిప్రాయ సేకరణ అని పేపర్లో వార్త చూసి ఈ ప్రాంతావాసిగా, జనసేన అభ్యర్థిగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి వెళ్తుండగా పోలీసువారు తమకు మూలపేట జంక్షన్ లో ఆపివేశారని ఈ ప్రభుత్వం ఎందుకు ఇంతలా భయపడుతుందో తెలియడం లేదని ప్రజలు లేని ప్రజాభిప్రాయ సేకరణ ఏంటని కణితి కిరణ్ తెలిపారు. జనసేనపార్టీ తరుపున మూలపేట, విష్ణుచక్రం గ్రామ ప్రజలకు తాము ఎల్లపుడు అండగా ఉంటామని తమ న్యాయమైన కోర్కెల డిమాండ్లకు జనసేన మద్దతు ఉంటుందని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంత వాసులను కలసి భవిష్యత్ కార్యాచరణ చేపడతామని అవసరమైతే ఈ ప్రాంత ప్రజల మనోభావాలను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాంత ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు ఇప్పటి ముఖ్యమంత్రి నాటి పాదయాత్రలో ఈ ప్రాంత వాసులకు ఇచ్చిన మాట ప్రకారం జీఓ నెంబర్ 1108ని రద్దు చేయాలని, అలాగే వడ్డీతంద్ర మత్యకారులపైన పెట్టిన పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని తెలిపారు. అలాగే తితిలీ తుఫాన్‌లో నష్టపోయిన రైతులకు పెంచి ఇస్తానన్న పరిహారం చెల్లించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని తెలిపారు.

## పామర్రు జనసేన నాయకులు ఆధ్వర్యంలో టీం పిడికిలి పోస్టర్లు ఆవిష్కరణ

**పామర్రు, (జనస్వరం) :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఎన్నారై జనసైనికులు రాజా మైలవరపు ఆధ్వర్యంలో 175 నియోజకవర్గాల పరిధిలో టీం పిడికిలి పేరిట వితరణ చేసిన గోడ ప్రతులు, వాహన స్టికర్లు, అధ్యక్షుల వారి కృష్ణా జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పచ్చిగళ్ళ సుధీర్ బాబు ఆధ్వర్యంలో, పామర్రు నియోజకవర్గం ఇంచార్జి తాడిశెట్టి నరేష్, రాపర్ల ఎంపీటీసీ కూనపరెడ్డి సుబ్బారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి వీరాస్వామి, జనసైనికులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది

### జనసేన నాయకులు



**విజయనగరం (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ లో దారుణమైన సంఘటన రేపల్లె లో ఒక నిండు గర్భిణీపై ఒక గ్యాంగ్ రేప్ చోటు చేసుకుంది. ఆ దారుణం మరువక ముందు విజయనగరం జిల్లాలో మరో సంఘటన జరిగిందన్నారు. ఉడా కాలనీలో ఉంటున్న ఓ వివాహిత తన ఇద్దరు పిల్లలను చదివించు కోవడానికి ఒక టీ దుకాణంలో పని చేసుకుంటుంది. కొంతమంది రాత్రి 11 సమయంలో కొందరు ఆకతాయిలు అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వం వైఫల్యమే వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కార్యకర్తలు ఇలా అందరూ కూడా దిశ చట్టం గురించి చాలా గొప్పలుగా చెప్పుకుం టున్నారు. దిశ చట్టం ఉంటే దిశ చట్టం పని చేస్తే ఇలాంటివి జరగవు. ఈ ప్రభుత్వం మహిళలకు ఎలాంటి రక్షణ ఇవ్వడం లేదు అని పార్వతీపురం జిల్లా పాలకొండ నియోజకవర్గ వీరఘట్టం మండల జనసేన నాయుకులు వజ్రగడ. రవికుమార్(జానీ) పుండరికం డిమాండ్ చేస్తున్నారు.

## దువ్వ గ్రామంలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న జనసైనికులు



**దువ్వ, (జనస్వరం) :** రోజు రోజుకి ఎండల తీవ్రత పెరగడంతో ప్రతిరోజు గ్రామస్తులకు బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత తగ్గే వరకూ ప్రతిరోజు ఇలాగే అందిస్తామని జనసైనికులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ రాములు మాట్లాడుతూ సేవ అనేది మా పార్టీ నాయకుడి దగ్గర నుంచి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో పయనించి 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకై తమ శాయశక్తులా ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేతి సురేష్, తాతల సాయి, సజ్జల దుర్గారావు, వేణు కొయ్య, విజయకుమార్, తుంగల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టీం పిడికిలి రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించిన గూడూరు జనసేన నాయకులు



**గూడూరు, (జనస్వరం) :** ఎన్నారై జనసేన నాయకులు రాజా మైలవరపు ఆధ్వ ర్యంలో టీం పిడికిలి వారు రూపొందించిన రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పంపిణీ చేయటానికి పంపిన (వాల్ పోస్టర్లు) ఆటో స్టిక్కర్లు కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో గూడూరు మండలం నగర పంచాయతీ జన సేన నాయకులు ఆకెపోగు రాంబాబు ఆవిష్కరించారు. దురదృష్టవశాత్తు అప్పు లపాలై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు బాసటగా ఒక్కో రైతు కుటుం బానికి లక్ష రూపాయలు చొప్పున అందిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల్లోకి తీసుకువెళ్ళే ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి రాజా మైలవరపు జనసేన నాయకుడు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న ఆకెపోగు రాంబాబు, పసుల గజేంద్ర రాజు, మురళి, సుంకన్న పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** పాలెంపాడు గ్రామంలో నివాసముంటున్న గం ధం. గురవయ్య కుమారుడు గంధం శంకరయ్య పిడుగుపాటుకు మృతి చెందిన వార్త విని చలించిన సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేనపార్టీ యువనేత రోసనూరు సోమశేఖర్ తనకి తోచినంతలో స్థానిక జనసైనికులుతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి, 11,500 వేల రూపాయలు అందించడం జరిగింది. అలాగే సంబంధిత ప్రభుత్వాధికారులుతో మాట్లాడి ఆ కుటుంబానికి అండగ ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం దొరవారిసత్రం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు రిషి.యల్లంపాటి నెల నెల ఆ కుటుంబానికి 2000 రూపాయిలు ఇస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రిషి, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, తడ మండల జనరల్ సెక్రెటరీ పులి. దిలీప్, శ్రీను, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

# జలవనరుల శాఖా మంత్రి ఇలాకాలో జలం లేని చలివేంద్రాలు

### జనసేన జిల్లా అధికార ప్రతినిధి తవిటి భవన్నారాయణ



**సత్తెనపల్లి, (జనస్వరం) :** జలవనరుల శాఖ మంత్రి నియోజకవర్గ కేంద్రమైన సత్తెనపల్లిలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రెండు ప్రధాన కూడళ్లలో ప్రజాప్రయోజనాల కోసం అన్నట్టు మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటుకు చలువ పందిళ్లు వేసి, చుట్టూ స్థానిక మంత్రి, ఎంపీల ఫోటోలతో ఫ్లెక్సీలు దిట్టంగా కట్టి సుమారు వారం కావస్తున్నా వాటిలో ఇప్పటివరకు మంచినీరు ఉంచడం జరుగలేదు. ప్రజాధనం ఉపయోగించి వీరు చేస్తున్న హడావిడి కేవలం వారి ప్రచార ఆర్భాటం కోసమేనా లేక ప్రజాప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా అనిపిస్తుంది. ఈ నేపథ్యంలో మిత్ర పక్షమైన బీజేపీతో కలసి సదరు చలివేంద్రాలు సందర్శించి, సత్వరమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టవలసినదిగా మీడియా ద్వారా సంబంధిత అధికారులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధికార ప్రతినిధి తవిటి భవన్నారాయణ, సత్తెనపల్లి బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, బిజెపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శంకరరావు, జనసేన సత్తెనపల్లి మండలం అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు సిరిగిరి మణికంఠ, పట్టణ యువ మోర్చా అధ్యక్షులు చలువాది హరికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు పగడాల సాంబశివరావు, పులిపాటి శ్రీరామమూర్తి, నోముల వెంకట చలపతిరావు, ఎద్దులదొడ్డి రమేష్, జనసైనికులు కుదుతూరి సిసింద్రీ, రామిసెట్టి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ



**అనకాపల్లి (జనస్వరం) :** పాయకరావుపేట నియోజకవర్గం పి ఎల్ లక్ష్మీపురం గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య హాజరై జనసేన జెండాను ఎగరవేశారు. అనంతపురం ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో జనసైనికులు అందరూ సమైక్యంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జిని ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగు పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గం జనసేనపార్టీ ఇంఛార్జ్ పరుచూరి భాస్కరరావు, గెడ్డం చైతన్య, రాష్ట్ర కార్యదర్శి శివదత్, ముక్క శ్రీనివాస్, పాయకరావుపేట మండలంలోని జనసేన సర్పంచులు, ఎంపీటీసీలు, భారీ ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు. అనంతరం వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## 100 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో 100 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో చేసినారు ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా రంజాన్ కు తోఫా పంపిణీ చేయడం ఆనందంగా ఉందని విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం మహిళలకు చేస్తున్న మోసాలపై మహిళలు చైతన్యవంతమై పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీకి అండగా నిలవాలన్నారు. మహేష్ నియోజకవర్గంలో మైనార్టీల సమస్య పై ప్రత్యేక దృష్టి పెడుతూ ఉద్యమిస్తున్నారని వారికి మీ అందరి ఆశీస్సులు ఉండాలని మహిళలను కోరారు. ముస్లిం మహిళల అందరికీ ప్రత్యేకంగా రంజాన్ శుభాకాంక్షలు విజయలక్ష్మి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మోబినా, రెడ్డిపల్లి.అనిత, పొట్నూరి. శ్రీనివాసరావు, నల్లబిల్లి. కనకారావు, స్టాలిన్ శంకర్, రవికుమార్, నరేష్, చిన్నారావు పాల్గొన్నారు.

## రైతు భరోసా యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

**ఉదయగిరి (జనస్వరం) :** జనసేన పార్టీ రైతు భరోసా యాత్ర గోడ పత్రిక, ఆటో స్టికర్ టీం పిడికిలి వారి ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం జలదంకి బస్టాండ్ ఆవరణలో జరిగింది. తదుపరి కార్యక్రమం పెరిగిన ధరలపై నిరసనగా బాదుడే బాధుడు కార్యక్రమం జరిగింది. జలదంకి మెయిన్ బజార్లో కార్యర్తలు నినాదాలతో అధికార పక్షంపై నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్ నిమ్మలపల్లి రామ చైతన్య, మండల అధ్యక్షులు తోట మురళి, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం స్వామి, జానీ, రఘు, చక్రాల సురేశ్, పాలంకి వేణు, సురేశ్ రెడ్డి, కోటేశ్వరరావు, కొండయ్య, అరవింద్, రామూర్తి, వరికుంటపాడు రసూల్, వెంకట్, వింజమూరు సుభాని, దత్తు, రాఘవేంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన అక్షయ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



**నెల్లూరు (జనస్వరం) :** సూళ్లూరుపేట నియోజకవర్గం, దొరవారిసత్రం మండలం, కొత్తపల్లి గ్రామంలో గ్రావెల్ గుంటలో పడి రెండు ఏళ్ళ చిన్నారి అక్షయ మృతి చెందిన విషయం తెలిసిందే. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరపున ఆ పాప తల్లిదండ్రులని పరామర్శించి రూ10,000 ఆర్థికసాయం చేయడం జరిగింది. అనంతరం ప్రమాదానికి కారణమయిన అక్రమ గ్రావెల్ గుంటని పరిశీలించడం జరిగింది. ప్రచార ఆర్భాటానికి తప్ప ఏ ఒక్క అంబులెన్సు ఆ బిడ్డ ప్రాణాలు కాపాడానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ నుండి వారి స్వగృహానికి తరలించడానికి కూడా ఏ అంబులెన్స్ కానీ మహాప్రస్థానం వాహనం కానీ ప్రభుత్వ హాస్పిటల్ లో సమకూర్చలేదు. ప్రైవేట్ అంబులెన్సుకి ఆర్థిక స్తోమత లేని ఆ బిడ్డ తండ్రి మృతదేహాన్ని ద్విచక్ర వాహనం పైన ఇంటికి తీసుకెళ్లడం నిజంగా చాలా దురదృష్టకరం. పేదవాడి ప్రాణాలకు ఒక భరోసా కల్పించేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని, చేతకాని వై సీ పీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ప్రజలందరికి తెలియచేస్తున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం చిరంజీవి మండల ప్రధాన కార్యదర్శి సమ్మాన సుకుమార్, మండల ప్రధాన కార్యదర్శి సమ్మాన శివ, మండల కార్యదర్శి సురేష్, మండల కార్యదర్శి నాయుడుపేట తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు వర్ధంతి



**ఆచంట (జనస్వరం) :** ఆచంట నియోజకవర్గం వల్లూరు గ్రామంలో విప్లవ వీరుడు, యువతల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన పోరాట యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకొని, అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జాతీయ నాయుకులు విగ్రహాలుకు పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లూరు గ్రామ సర్పంచ్ నెలపూడి బేబీ రామ్ మోహనరావు, ఉపసర్పంచ్ గెద్దాడ శ్రీనివాస రావు, జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్, తోట తాతాజీ, కోసూరి సూర్యనారాయణరాజు, పంపన శ్రీనివాసరావు, జనసేనపార్టీ కార్యక్రమాల కమిటీ జిల్లా సభ్యులు బండారు శేఖర్, బొక్కా జైన్, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు వర్ధంతి



**అరకు (జనస్వరం) :** విప్లవ జ్యోతులు రగిలించి,బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు మాదాల శ్రీరాములు, కొనెడి లక్ష్మణ్ రావు, బంగరు రామదాసు, శ్రీనివాస రెడ్డి, మండల నాయకులు సంతోష్ సింగ్, పొద్దు అర్జున్, డుంబ్రిగుడా మండల అధ్యక్షుడు కొనెడి చిన్నా రవు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాదాల శ్రీరాములు మాట్లాడుతూ మన్నెం యోధుడు తెలుగుజాతి ముద్దు బిడ్డ బ్రిటిష్ పాలకులను గడగడ లాడించి నెత్తురు మండే యువతకు అరాద్యుడన్నారు. మన్యం గుండె గుడిలో కొలువైన దేవుడు రవి అస్తమించని బ్రిటిష్ మహా సామ్రాజ్యాన్ని కూల గొట్టిన మహావీరుడు. బ్రిటీషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం, మన్యం వీరుడు మాతృభూమి బానిస సంకెళ్లను తెంచేందుకు పోరాడిన స్వాత ంత్ర్య సమరయోధుడని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి తరత రాలకు స్ఫూర్తిదాయకమని, ఈ మన్యం ప్రజల హృదయాల్లో ఎప్పటికి ఆ మహా నీయుడికి ఒక చిరస్మరణీయ స్థానం ఉంటుందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన మహనీయుడుకి అల్లూరి సీతారామరాజు గారికి గిరిజన జాతి ఎప్పుడు రుణపడి ఉంటదన్నారు. ఉద్యమాలకు పోరాటాలకు త్యాగాలకు మారుపేరని, అల్లూరి సీతారామరాజు మనకు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.

## రంజాన్ ప్రార్థనల్లో పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** రంజాన్ పర్వదినం సందర్భంగా చిట్టినగర్ మోతి మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్. మత పెద్దలు ఇమామ్ నజీర్ అహ్మద్ గారు ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లాహ్ ఆశీస్సులు పవన్ కళ్యాణ్ గారి పై మరియు మీపై ఉంటాయని రాబోయే రోజుల్లో జనసేన పార్టీకి పవన్ కళ్యాణ్ గారికి మీకు మంచి భవిష్యత్తు ఉంటాయని ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కమిటీ వారు రంజాన్ సందర్భంగా షామియనా, మంచినీళ్లు, కూలర్లు చక్కగా ఏర్పాటు చేశారని, రంజాన్ అంటే నెల రోజుల పండగ అని, ఈ పవిత్ర మాసంలో ఖురాన్ ఉద్భవించిందని, ఈ పవిత్ర ప్రాం తంలో నుంచొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని, ఖురాన్ ప్రపంచ మానవాళికి ఒక దిక్సూచి లాంటిదని తెలియజేశారు. డివిజన్ అధ్యక్షులు పొట్నూరి. శ్రీను, బొమ్ము రాంబాబు, బత్తుల. వెంకటేష్, రెడ్డిపల్లి గంగాధర్, ఏలూరు సాయి శరత్, శిగినంశెట్టి రాము, జనసేన నాయకులు నూనె జె సోమశేఖర్, తమ్మిన రఘు, బావి శెట్టి శ్రీనివాస్, కెఎస్ఎన్ మూర్తి, పోలిశెట్టి శివ,సాంబ పాల్గొన్నారు.

రక్తపుమడుగులో ఉన్న తల్లి బిడ్డను కాపాడి

# మానవత్వాన్ని చాటుకున్న గుడివాడ పట్టణ జనసైనికులు



**గుడివాడ (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక బొమ్ములూరు రోడ్డులో ఒక తల్లి కాలు విరిగి తీవ్ర రక్తస్రావంతో ఇబ్బంది పడటంతో అటుగా వెళ్తున్న ప్రజలు, వాహనదారులు ఎవరూ పట్టించుకోలేదు. ఒక మహిళ పరిస్థితిని చూసి 108 మరియు 100 కాల్ చేసిన సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడంతో గుడివాడ పట్టణం జనసేన సైనికులుకి సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో తీసుకుని వెళ్లి చికిత్స చేపించి ప్రాణాలు కాపాడడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ రెండు గంటల నుంచి తల్లి రక్తపుమడుగులో ఉండి చిన్న బిడ్డ ఏడుస్తున్న ఎవరూ పట్టించుకోలేదని మానవత్వం మంటగలిసి పోతుందని ఒక కాకికి చిన్న ఇబ్బంది వస్తానే పది కాకులు కావు కావు అని అరుస్తూ ఉంటాయన్నారు. మరి మనం మనుషులం అయ్యి ఉండి మానవత్వని మంట కలుపుతున్నామని దయ చేసి మానవత్వాన్ని బ్రతికించండి అని మానవ సేవే మాధవ సేవ అని తెలియజేశారు. వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బందికి, పోలీస్ వారికి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరీం, అయ్యప్ప, జగదీష్, మెకానిక్ మూర్తి, పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణను గాలికొదిలేసిన ప్రభుత్వం

**అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి**



**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్రంలో రోజూ ఎక్కడో చోట మహిళలపైన అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించ లేదు అని అర్ధమైపోయింది? పోలీసులే రక్షణ కల్పించాలని అనంతపురం జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు రక్షణ కల్పించలేక తిరుపతి సభలో ప్రతిపక్షాలే అత్యాచారాలు చేయిస్తున్నారు అని నిందించడం సిగ్గుచేటు, హేయమైన చర్య. జగన్ మోహన్ రెడ్డి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేయకుండా రాజకీయ కోణంలో విమర్శలు చేయడం చాలా బాధాకరం. కేవలం మరలా తన అధికారం నిలుపుకోవడం కోసమే ప్రవర్తిస్తున్న తీరు సిగ్గుచేటు. కాకినాడ సభలో చంద్రబాబునాయుడు మాట్లాడిన మాటలు చాలా విడ్డూరం. మరల తను ముఖ్యమంత్రి అయితే అసెంబ్లీకి వస్తారట! రాష్ట్ర ప్రజలు నీ అవసరంలేదని 2019 ఎన్నికలలోనే తీర్పు ఇచ్చారు? ఇంకా ఈ పెద్దమనిషి అర్థం కావట్లేదు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కౌలు రైతుల సమస్యల పట్ల స్పందిస్తున్న తీరు, రాష్ట్ర ప్రజలే కాక దేశ ప్రజలు హరిస్తున్న తరుణంలో ఈ సమస్యను పక్కదోవ పట్టించి ప్రజల దృష్టిని మళ్లించే కోసం, అధికార పక్షం ప్రతిపక్షం దొంగ నాటకాలు ఆడుతున్నారని, అలాగే ప్రజలని మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను కులమతాలగా విభజించి వీరు అధికార కోసం ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

# తేజస్వినీ హంతకులను వెంటనే ఉరితీయాలి : కదిరి జనసేనపార్టీ




కదిరి, (జనస్వరం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై, చిన్నారులపై, దళితులపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, దాడులు జరుగుతూనే ఉన్నా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర మాత్రం వీడలేదు. రాష్ట్రానికి ఒక మహిళ హోమ్ మినిస్టర్ గా ఉండి కూడా మహిళపై జరుగుతున్న అత్యాచారాలను, దాడులను అరికట్టాల్సింది పోయి తల్లి తండ్రుల పెంపకంపై విమర్శలు చెయ్యడం బాధ కలిగించే అంశం. రాష్ట్రంలో జరుగుతున్న దాడులను చూస్తూ తమ ఆడబిడ్డలను ఉన్నతమైన చదువులకు పంపించాలన్నా, బయట ప్రాంతాలకు వెళ్లాలన్నా భయందోనలకు గురి అవుతున్నారు. మహిళలకు రక్షణ కల్పించలేని ఈ అసమర్థ ప్రభుత్వం ప్రచారాలకు మాత్రమే దిశా చట్టం అని ప్రగల్భాలు పలుకుతోంది తప్పా ఎక్కడా అమలుకు ఈ చట్టాలు అమలుకు నోచుకోలేదు. గన్ను వచ్చే లోపే జగన్ వస్తాడు అని చెప్పిన రోజమ్మ ఇప్పుడు నువ్వెక్కడ ఉన్నావని రాష్ట్రంలో ఉన్న మహిళలంతా నిలదీసే పరిస్థితి ఏర్పడింది. వీరికి పదవుల మీద ఉన్న వ్యామోహం రాష్ట్ర ప్రజలను, మహిళలను రక్షించడంలో లేదు. ఇప్పటికైనా ఈ ముఖ్యమంత్రి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని సత్యసాయి జిల్లా గోరంట్లలో బీటెక్ చదువుతున్న విద్యార్థినిని అతికిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను శిక్షించి ఆ కుటుంబ సభ్యులకు న్యాయం చెయ్యాలని కదిరి జనసేనపార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేయడం జరిగింది.

తేజస్వినికి న్యాయం చేయాలని

# గోరంట్ల జనసేనపార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన



**గోరంట్ల, (జనస్వరం) :** గత రెండు రోజుల క్రితం దారుణ హత్య కాబడిన బోయ తేజస్వినికి న్యాయం జరగాలి అని గోరంట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బస్టాండ్ వరకు భారీ ఎత్తున కొవ్వొత్తుల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే బస్టాండ్ ఆవరణలో రోడ్డుపై బైఠాయించి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఘటన జరిగి 3 రోజులు కావొస్తున్న ప్రభుత్వం దీనిపై ఎందుకు స్పందించలేదు. రాష్ట్రంలో మహిళలపై రోజుకో అత్యాచారం జరుగుతున్న దిశా చట్టం ఎందుకు పనిచేయడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. అధికారులు ఇప్పటికి అయిన స్పందించి తేజస్విని కుటుంబానికి న్యాయం జరగాలని, ఈ విషయం గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిన్ననే ఈ ఘటన స్పందిస్తూ దోషులకు కఠిన శిక్షలు పడాలని అన్నారు. తేజస్వినికి న్యాయం జరిగే వరకు ఆ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్, నాయకులు వెంకటేష్, గొల్ల అనిల్ కుమార్, సంతోష్, నాగేంద్ర, మల్లికార్జున, బాబావలి, బాలు, రమేష్, అనిల్, నరేంద్ర, ఆటో రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl